నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 23-2-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:157 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

అగణితమగు శోధనతో
నుగమును బెంపొందజేయు నుత్సాహముతో
జగతి వరించగ-పుస్తక
ముగ ప్రచురితమయ్యె మొట్ట మొదటిగ బైబిల్ !!

(23-2-1455 మొట్ట మొదటి సారి బైబిల్ పుస్తకంగా వచ్చిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

అధినేతలు ఎవరైనా
అవసరానికోమాట
ఆధునిక రాజకీయ
అవకాశ వాదబాట
అధికారం కొరకు ఎన్నో
హామీలు ఇస్తుంటరు
ఎవరొచ్చిన సంపూర్తిగా
ఎక్కడమలు చేస్తుంటరు

-వేల్పుల నారాయణ
9440433475

టన్నెల్‌లో చిక్కుకున్న 8 మంది .. సహాయ కార్యక్రమాలలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు..

-ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల్లో అపశ్రుతి
-మూడు మీటర్ల మేరకు కుంగిన టన్నెల్
-ఆ మేర కుప్పకూలిన పైకప్పు
-ప్రమాదంలో 13 తీవ్ర గాయాలు
-సొరంగంలో చిక్కుకున్న మరో ఎనిమంది కార్మికులు
-ప్రమాద సమయంలో లోపల 50 మంది
-42మంది సురక్షితంగా బయటకు
-సహాయకకార్యక్రమాలకు ఎన్డీఆర్ఎఫ్ కు పిలుపు
-కొనసాగుతున్న సహాయక చర్యలు
-స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్
-సహాయక చర్యల్లో స్పీడ్ పెంచాలని ఆదేశం
-ఘటనా స్థలంలో మంత్రులు ఉత్తమ్, జూపల్లి

హైదరాబాద్, ఫిబ్రవరి 22:శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ పనుల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట వద్ద పనులు జరుగుతున్న ఈ సొరంగం మార్గంలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. శనివారం ఉదయం 8:30 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఎస్ఎల్‌బీసీ ఎడమవైపు సొరంగం పనులు జరుగుతుండగా సుమారు 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం జరిగింది. నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు సొరంగం పనులు మొదలయ్యాయి. ఇంతలోనే ఈ ప్రమాదం చోటు చేసుకుంది. టన్నల్ బోర్ మెషిన్‌తో పని జరుగుతున్నప్పుడు అక్కడ ఎనిమిది మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. వారంతా అక్కడే చిక్కుకుపోయారు. ఈ విషయాన్ని మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి వెల్లడించారు.. మరో మంత్రి జూపల్లితో కలసి సహాయ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్న ఆయన ప్రమాద వివరాలను వివరించా రు..

10 రోజుల క్రితం అమర్చిన టన్నెల్ రింగ్స్ నుంచి నీరు రావడంతో ప్రమాదం సంభవించిందన్నారు.. ఇసుక కరిగి పని జరుగుతున్న రింగ్ పైన మూడు మీటర్ల మేర మట్టి పెళ్లలు విరిగిపడ్డాయన్నారు. ఆ సమయంలో అక్కడ విధులలో ఉన్న ఎనిమిది మంది అక్కడే చిక్కుకుపోయారని తెలిపారు..

ప్రమాదం జరిగిన సమయంలో టన్నెల్ లో మొత్తం 50 మంది విధులలో ఉండగా, వారిలో సగం మందికి పైగా బయటకు వచ్చేయగా, మరో 17 మందిని ఫైర్ సిబ్బంది, పోలీస్ లు బయటకు తీసుకొచ్చారని చెప్పారు.. ప్రమాదం 14 కిలో మీటర్ల లోపల జరగడంతో అక్కడకు సహాయ బృందాలు వెళ్లడం కష్ట సాధ్యంగా మారిందని ఉత్తమ్ చెప్పారు..

ప్రధానంగా మట్టి పెళ్లలు రిగ్ పై పడటంతో అది కదలి అవకాశం లేకపోయిందన్నారు. దీనితో సహాయ కార్యక్రమాల కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కోసం కేంద్రాన్ని అభ్యర్థిం చామన్నారు.. ఇదే సమయంలో స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా తక్షణం సహాయ కార్యక్రమాల కోసం సంఘటనా స్థలానికి వెళ్లవలసిందిగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఆదేశించారు.. దీంతో మూడు బృందాలు అక్కడికి బయలుదేరాయి . విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం అక్కడికి మరికొద్ది సేపట్లో అక్కడికి చేరుకోవచ్చని మంత్రి చెప్పారు. .. ఈ రాత్రికి లోపల చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకొస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు

ప్రమాద సమయంలో టన్నెల్‌లో 50 మంది..

టన్నెల్ ప్రమాద సమయంలో 50 మందికి పైగా కార్మికులు వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్నారు. భారీ శబ్దం రావడంతో చుట్టుపక్కల పనిచేస్తున్న కార్మికులు అప్రమత్తమై బయటకు పరిగెత్తారు. ఇప్పటి దాకా 42మంది కార్మికులను టన్నెల్ నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.. ఇక.. సొరంగంలో ఎనిమిది రు కార్మికులు చిక్కుకున్నారు. వారిని తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కాగా, ఈ టన్నెల్ పనులను జేపీ కాంట్రాక్టర్ సంస్థ నిర్వహిస్తోంది. సొరంగంలో చిక్కుకున్న కార్మికుల వివరాలను అధికారికంగా ప్రభుత్వం ప్రకటించింది. గుర్జిత్ సింగ్ (పంజాబ్), సన్నీత్ సింగ్ (జమ్మూ కశ్మీర్), శ్రీనివాసులు (యూపీ), మనోజ్ రూబెన్ (యూపీ), సందీప్ (జార్ఖండ్), సంతోష్ (జార్ఖండ్), జట్కా హిరాన్ (జార్ఖండ్). అంజూ సాహు(జార్ఖండ్)

సంఘటనా స్థలానికి మంత్రుల రాక..

ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రమాదం జరిగిన ప్రాంతానికి వచ్చారు. నాగర్ కర్నూలులో ఉన్న మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా ప్రమాద స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు.. నాగర్ కర్నూలు కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్, ఇతర ఉన్నతాధికారులు ప్రమాద స్థలానికి చేరుకున్నారు. స్వయంగా సహాయ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్నారు.

సహాయ కార్యక్రమాలను హైదరాబాద్ నుంచి పర్యవేక్షిస్తున్న సిఎం రేవంత్...

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగ్రాంతి వ్యక్తం చేశారు. టన్నెల్ పైకప్పు కూలిన ఘటనలో పలువురికి గాయాలైన సమాచారం అందిన వెంటనే సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, ఇరిగేషన్ విభాగం అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు అందించాలని ఆదేశించారు. లోపల చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తెచ్చి వారికి అత్యవసరవైద్యం అందించాని కోరారు.. అవసరమైతే గాయపడిన కార్మికులను హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు తరలించాలని సూచించారు.. కాగా, అక్కడి పరిస్థితిని రేవంత్ ఎప్పటికప్పుడు హైదరాబాద్ ఉంచి సమీక్షిస్తున్నారు..

దేశవ్యాప్తంగా కులగణన చేయడమే రాహుల్ లక్ష్యం.. సీఎం రేవంత్

-తొలి అడుగుగా తెలంగాణ నుంచే ప్రారంభించాం
-ఆ ఘనత నాకు దక్కడం అదృష్టం
-మా బిసి లెక్కలన్నీ పక్కా..
-కెసిఆర్‌వి అన్ని దొంగ లెక్కలే
-రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్, బిజెపిల విమర్శలు
-బిసి నేతల సమావేశంలో రేవంత్ రెడ్డి ఉద్ఘాటన

హైదరాబాద్, ఫిబ్రవరి 22:కులగణన విషయంలో ఎంతో మంది రాష్ట్రానికి సీఎంలుగా పనిచేసినా ఎవరికీ రాని అవకాశం తనకు వచ్చిందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ మోడల్‌ను దేశం మొత్తం అమలు చేయాలనే కార్యాచరణను రాహుల్ గాంధీ సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ప్రజాభవన్ లో ఇవాళ జరిగిన బిసి నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ? అందుకే బీజేపీ నేతలు కులగణనను తప్పుబడుతున్నారన్నారు. కులగణన సర్వేను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీసీలదేనని.. అంతా తానే చూసుకుంటానని అనుకోవడం సరికాదని తెలిపారు.

ఎన్నో జాగ్రత్తలు తీసుకుని శాస్త్రీయంగా కులగణ సర్వే నిర్వహించామని లెక్కలు తప్పు అని కొందరు విమర్శిస్తున్నారని.. ఎక్కడ తప్పు ఉందో బీఆర్ఎస్, బీజేపీ నేతలు చెప్పాలని సవాల్ విసిరారు. న్యాయపరంగా ఇబ్బందులు రావొద్దనే రెండోసారి కులగణన సర్వేకు అవకాశం కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

స్వాతంత్రం వచ్చాక ఇప్పటి వరకు బీసీల లెక్కలు ఎవరూ తీయలేదని గుర్తు చేశారు రేవంత్. రిజర్వేషన్ల విషయంలో బీసీ సంఘాలు డిమాండ్ చేయకముందే రాహుల్ హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ హామీ మేరకు సీఎంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని అన్నారు.

దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సాహసానికి తాను పూనుకున్నట్లుగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకలజనుల సర్వే పేరుతో కేసీఆర్ కాకి లెక్కలు చెప్పారని ఆ సర్వేలో తప్పులు ఉన్నాయి కాబట్టే లెక్కలు అధికారికంగా బయట పెట్టలేదని అన్నారు.

150ఇళ్లను క్లస్టర్‌గా తీసుకుని అత్యంత పకడ్బందీగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పారదర్శకంగా సర్వే చేపట్టామని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో తప్పులు ఎక్కడ ఉన్నాయో చూపించాలని సవాల్ విసిరారు. గణాంకాలు మా ఇష్టపూర్వకంగా తాము రాయలేదని.. ఇంటి యజమాని స్వయంగా చెప్పిన లెక్కలే మా సర్వేలో ఉన్నాయని స్పష్టం చేశారు.

తమ లెక్కలను తప్పని చెప్పే వాళ్లు ఎక్కడైనా వెరిఫై చేసుకోవచ్చని అన్నారు. పారదర్శకంగా సర్వే చేస్తే విపక్షాలు తప్పని విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని కామెంట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు వివరాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఓసీల సంఖ్యను కేసీఆర్ తన సకలజనుల సర్వేలో 21శాతంగా చూపించారని వాస్తవానికి తాము చేపట్టిన సమగ్ర సర్వేలో వారు 17శాతమే ఉన్నట్లుగా తేలిందన్నారు. ఇక్కడే తప్పు ఎవరు చేశారో తేటతెల్లం అవుతోందని సెటైర్లు వేశారు. గుజరాత్ లో ముస్లింలను బీసిలలో మోడీ కలిపారని అంటూ తమ ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లింలను బీసీల్లో కలిపితే బండి సంజయ్ ఎట్లా విమర్శిస్తారని ఫైర్ అయ్యారు.

సర్వే పకడ్బందీగా చేశాం .. ఎవరికి సందేహం అవసరం లేదు - డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, ఫిబ్రవరి 22: బిసి సర్వే పకడ్బందీగా జరిగిందన్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క . ఫైనల్ గా బీసీ జనాభా 56 శాతమని, కేటీఆర్ లాంటి వాళ్లు సర్వేలో పాల్గొనలేదని ఆయన పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో బీసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భట్టి తో పాటు , పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా బీసీ కులగణన, 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చిస్తున్నారు.

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఛాలెంజ్ గా తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసిందని, ఎవరికి సందేహం అవసరం లేదన్నారు ఇంత బాగా సర్వే చేస్తే కూడా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మనం ఇంత చేసినా కొందరు రాజకీయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమాజం రాజకీయ ప్రేరేపితం కాబట్టి అంటుంటారని, బీఆర్ఎస్.. బీజేపీ బాగోలేదు అని చెప్పడంతో బీసీలకు లబ్ధి చేయొద్దు అని ఆలోచనతో.. అందుకే బాగోలేదు అంటున్నారన్నారు.

సర్వే మనకు టార్చ్ లాంటిది

ఇది మనకు టార్చ్ లాంటిదని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. దాన్ని అందుకుని ముందుకు పోవాలని, సీఎం రేవంత్ నీ అభినందిస్తున్నామన్నారు. సామాజిక సర్వే చేస్తే వచ్చే ఇబ్బందులు ఉంటాయని, కానీ రేవంత్ రాహుల్ గాంధీ అజెండానే నా అజెండా అని చెప్పారన్నారు. చాలా స్పష్టంగా ఉన్నారు సీఎం అని, సామాజిక న్యాయం చేయడానికి అవకాశం వచ్చింది అని చెప్పారు . బీఆర్ఎస్. బీజేపీ కుట్ర చేస్తున్నాయని, బీసీలకు ఆ ఫలాలు అందొద్దు అని వారి ఆలోచన అని ఆయన విమర్శించారు. బీసీ లు చైతన్యవంతులుగా ఉంటే బిఆర్ఎస్ కి నష్టం జరుగుతుందని భయంతో ఉందని విమర్శించారు. అందుకే తప్పులు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తుందని ఆయన మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా సర్వే చేయాల్సి వస్తుంది అని బీజేపీ ఈ సర్వేను అడ్డుకుంటుందని వ్యాఖ్యానించారు.

రాష్ట్రపతి నిలయంలో ఈనెల 27, 28న జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:బొల్లారం, ఫిబ్రవరి 22: జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 27, 28వ తేదీల్లో రాష్ట్రపతి నిలయంలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి నిలయం అధికారి రజిని ప్రియ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విజ్ఞాన ఆవిష్కరణ ప్రదర్శనలు రెండు రోజులపాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు. దీని ద్వారా విద్యార్థులు విజ్ఞానం, సాంకేతికతో నూతన పరిణామాలు అన్వేషించుకు నే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.

సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్(సీడీఎఎఫ్ ఢీ), నేషనల్ రివోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సి), సీఎస్ ఐఆర్ -సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మోలక్యులర్ బయాలజీ(సీసీఎంబీ), సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్(ఎన్ఐఎన్) , నేషనల్ జియోఫి నికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్జీఆర్ఐ) సంస్థలు తమ పరిశోధన, అభివృద్ధి ఆవిష్కరణలను ప్రదర్శించడానికి స్టాల్స్ ఏర్పాటు చేస్తారని వెల్లడించారు. అదేవిధంగా జన విజ్ఞాన వేదిక, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ విజ్ఞాన, సాంకేతికత, వారసత్వంపై పుస్తక ప్రదర్శన నిర్వహించనున్నారని తెలిపారు.

భారతదేశంలోని శాస్త్రజ్ఞుల ఫోటో ప్రదర్శన, ప్రముఖ శాస్త్రవేత్తల అకాడమిక్స్, ఇన్నోవేటర్స్ ఆధ్వర్యంలో విజ్ఞానంలో పురోగతి, శాస్త్రంతో నరదా, సైన్సును అవగతం చేసుకోవడంతో పాటు కెరీర్లు అంతరిక్ష అన్వేషణ, శాస్త్రంలో ఆవిష్కరణలు వంటి విభిన్న ఆసక్తికర అంశాలను ఉద్దేశించి వర్క్ షాపులు నిర్వహించబడతాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్విజ్, సైన్స్ మోడల్ ఎగ్జిబిషన్లు, పోస్టర్ మేకింగ్ వంటి పోటీలు కూడా ఉంటాయని వెల్లడించారు. కావున ఆసక్తి కలిగిన విద్యార్థులు రాష్ట్రపతి నిలయం వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు రాష్ట్రపతి నిలయం 040-29560518 ను సంప్రదించవచ్చని సూచించారు.

బిసి రిజర్వేషన్ పెంపుపై ప్రధాని మోదీని కలుస్తాం -మంత్రి పొన్నం

హైదరాబాద్, ఫిబ్రవరి 22: రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇక బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని, తమిళనాడు తరహాలో షెడ్యూల్-9 పెట్టాలని కేంద్రాన్ని కోరతామని తెలిపారు. ఈ విషయం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారం అందిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.

హైదరాబాద్ లో నేడు జరుగుతున్న బిసి నేతల సమావేశానికి వచ్చిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ బీజేపీ నేతలు కూడా బీసీల ప్రయోజనాలను గుర్తించి రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో 96.9% మంది పాల్గొన్నారని, కేవలం 3.1% మంది మాత్రమే అందులో పాల్గొనలేదని వివరించారు. ఈ క్రమంలో, రెండో విడత కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ హక్కులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

కులగణనలో దేశానికే దిక్సూచి...

తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిసారిగా కులగణన చేపట్టి దేశానికి దిక్సూచిగా నిలిచిందని పొన్నం ప్రభాకర్ గర్వంగా ప్రకటించారు. కులగణన సర్వేపై అనవసర విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు కూడా ప్రజల ప్రయోజనాలను గుర్తించి ఇందులో పాల్గొనాలని సూచించారు. ఈ గణన వల్ల బీసీల అసలైన జనాభా గణనలోకి వచ్చి, వారికి న్యాయం జరిగే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. సర్వేలో పాల్గొనడం వలన బీసీ జనాభా గణనకు సరైన దిశలో ఆందోళనలు నడిపించవచ్చని, బీసీల హక్కుల కోసం పోరాడే వారు తప్పకుండా ఇందులో పాల్గొనాలని మంత్రి అన్నారు. అయితే, ఈ సర్వేను అర్థం చేసుకోకుండా, రాజకీయ కారణాలతో విమర్శలు చేయడం సరైన ధోరణి కాదని చెప్పారు

తెలంగాణ బీసీలకు సముచిత హక్కులు, సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలుతో పాటు, సర్వే ద్వారా వారికున్న పరిస్థితులను పూర్తిగా అర్థం చేసుకొని, భవిష్యత్తులో మరింత ప్రాధాన్యతనిచ్చే విధంగా ప్రభుత్వ విధానాలను రూపొందిస్తామని తెలిపారు.

కొనసాగుతున్న మహాకుంభమేళా.. త్రివేణీ సంగమంలో పుణ్యాస్నానాలు చేసిన కేంద్ర మంత్రి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా ముగింపు దశకు చేరుకుంది. మరో ఐదు రోజుల్లో మహాకుంభమేళా ముగియనుంది. ఈ క్రమంలో గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమం లో పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. 45 రోజుల పాటు జరిగే ఈ కుంభమేళాకు సామాన్య భక్తులతోపాటు ప్రముఖులు కూడా తరలివస్తున్నారు.

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు ఇప్పటికే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన విషయం తెలిసిందే. తాజాగా కేంద్ర మంత్రి జేపీ నడ్డా (ఏఖ ఔజీటటజీ) మహాకుంభమేళాను సందర్శించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు చేశారు.

కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13వ తేదీన మహాకుంభమేళా ప్రారంభమైంది. ఫిబ్రవరి 26 శివరాత్రి వరకూ ఈ కుంభమేళా కొనసాగనుంది. దాదాపు 45 రోజులపాటూ జరిగే ఈ మహా కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి దాదాపు 50 కోట్ల మంది భక్తులు వస్తారని యూపీ ప్రభుత్వం ముందుగా అంచనా వేసింది. అయితే, అంచనాలకు మించి భక్తులు తరలివస్తున్నారు. 41 రోజుల వ్యవధిలోనే దాదాపు 60 కోట్ల మంది భక్తులు స్నానాలు ఆచరించినట్లు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. మరో ఐదు రోజుల పాటు భక్తుల రద్దీ ఇదేవిధంగా కొనసాగుతే.. మహా కుంభమేళాలాలో పవిత్ర స్నానాలు చేసే భక్తుల సంఖ్య 65 కోట్లు దాటుతుందని యోగి ప్రభుత్వం అంచనా వేస్తోంది. మహా కుంభమేళాలో చివరి రోజైన ఫిబ్రవరి 26న రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా.

ప్రధాని మోడీతో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా శనివారం ఉదయం ప్రధాని నరేంద్రమోడీని కలిశారు. కొత్తగా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఆమె మర్యాద పూర్వకంగా ప్రధానిని కలిశారని బీజేపీ వర్గాలు తెలిపాయి. ప్రధానితో భేటీ సందర్భంగా మోడీ ఆమెకు పలు సలహాలు, సూచనలు ఇచ్చినట్లు సమాచారం. అంతకుముందు రేఖా గుప్తా ఢిల్లీ యూనివర్సిటీ పరిధిలోని తాను చదువుకున్న కాలేజీకి వెళ్లారు. అక్కడ ప్రిన్సిపల్, విద్యార్థులను కలిసి మాట్లాడారు.

ఈ సందర్భంగా రేఖాగుప్తా మాట్లాడుతూ.. ఇక్కడ చదివిన రేఖా గుప్తా మాత్రమే కాదు మీరంతా కూడా సీఎంలు కావాలని విద్యార్థులతో అన్నారు. కాలేజీ ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. రేఖా గుప్తాకు తన ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని చెప్పారు. కాగా ఢిల్లీలో కొత్తగా కొలువుదీరిన బీజేపీ సర్కారు.. సోమవారం నుంచి అంటే ఫిబ్రవరి 24 నుంచి మూడు రోజులపాటు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించబోతోంది.

ప్రపంచ శాంతి స్థాపనలో రోటరీ ఇంటర్నేషనల్ ప్రముఖ పాత్ర

(23 ఫిబ్రవరి "ప్రపంచ శాంతి, అవగాహన దినోత్సవం" సందర్భంగా)

23 ఫిబ్రవరి 1905న పాల్ పి. హారిస్ చొరవతో మరో ముగ్గురిని మిత్రులతో తొలి సమావేశంలో ఏర్పాటు చేసిన ఫలితంగా ప్రపంచ ప్రఖ్యాత సేవా సంస్థ రోటరీ ఇంటర్నేషనల్ ఏర్పడడంతో పాటు ఆ స్వచ్ఛంద సంస్థ ప్రపంచ శాంతి స్థాపన, యుద్ధాలు/సంక్షోభాల నిర్మూలన లేదా పరిష్కారాలకు చేస్తున్న మహత్తర ప్రయత్నాలను గుర్తించిన ప్రపంచ సమాజం ప్రతి ఏట 23 ఫిబ్రవరిన ''ప్రపంచ శాంతి, అవగాహన దినోత్సవం'' నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. సేవా దృక్పథం కలిగిన వ్యక్తులు తమ సమయం, సంపద, మేధస్సును వినియోగించి సమాజ సేవలు చేయడానికి చికాగోలో "రోటరీ ఇంటర్నేషనల్" ఏర్పడడం, ఇతర అమెరికన్ నగరాలకు విస్తరించడం, ప్రపంచ దేశాల్లో కూడా రోటరీ క్లబ్బులు ఏర్పడడం జరిగింది. 23 ఫిబ్రవరి 1905న ఒక చిన్న క్లబ్‌తో ప్రారంభమైన రోటరీ సంస్థ నేడు 46,000 క్లబ్బులతో 1.9 మిలియన్ల స్వచ్ఛంద సేవకులతో విశ్వవ్యాప్తంగా అనేక సమాజ అవసర సేవాకార్యక్రమాలను చేయడం కొనసాగుతున్నది. 01 జనవరి 1920 రోజున భారత్‌లో కలకత్తా రోటరీ క్లబ్ ఏర్పడడంతో మొదలు నేటికి దేశవ్యాప్తంగా 3,000లకు పైగా రోటరీ క్లబ్బులతో 1,15,000 మంది సభ్యులు లేదా పొటేరియన్లు తమ సేవలను స్వచ్ఛందంగా కొనసాగిస్తున్నారు.

అంతర్జాతీయ సంక్షోభాల నివారణకు రోటరీ ప్రయత్నాలు:

ప్రపంచ శాంతి, అవగాహన దినోత్సవం వేదికగా యుద్ధాలు లేదా సంక్షోభాల పరిష్కారానికి చొరవ తీసుకుంటూ సామరస్యత, శాంతి, అవగాహనలను కల్పించడం జరుగుతుంది.

ఐక్యరాజ్యసమితితో కలిసి మానవీయ చేయూత, వ్యాధుల కట్టడి, చికిత్స, విద్య/అక్షరాస్యత, ఆర్థిక సామాజికాభివృద్ధి, శాంతి స్థాపన లాంటి సేవలు అందిస్తున్నారు. 2025 ప్రపంచ శాంతి, అవగాహన దినోత్సవం ఇతివృత్తంగా "పరస్పర అవగాహనతో సంక్షోభాలను పరిష్కరించుకొని శాంతి మార్గాన నడవడం" అనే అంశాన్ని తీసుకున్నారు. ఇలాంటి గంభీరమైన విషయాలను దృష్టిలో ఉంచుకొని సంక్షోభాల పరిష్కారంతో శాంతి స్థాపనకి ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది యూనివర్సిటీల్లో కోర్సులను కూడా రోటరీ సంస్థ ప్రారంభించడం హర్షణీయం. దీనితో పాటు శాంతి మరియు సమస్యల పరిష్కారంలో కృషి చేసిన 75 మందికి గ్రాడ్యుయేట్ స్టడీస్‌లో అడ్మిషన్లు ఇవ్వడం కూడా జరిగుతున్నది.

"సర్వీస్ ఎబో సెల్ఫ్ (స్వంత పనుల కన్న సేవలే మిన్న)" అనే నినాదంతో సేవలు అందిస్తున్న రోటరీ సంస్థ "స్వచ్ఛంద సేవకులకే తమ తమ వృత్తిలో రాణింపు కలుగుతుంది" అని నమ్ముతున్నది.

ఇలాంటి రోటరీ ఇంటర్నేషనల్‌తో పాటు లయన్స్ ఇంటర్నేషనల్ కూడా విశ్వవ్యాప్తంగా స్వచ్ఛంద సేవలను అవసరార్థులకు అందిస్తూ పేద ప్రజల పక్షపాతులుగా నిలుస్తున్నారు. అలాంటి నిస్వార్థమైన సేవకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుదాం, అవసరమైన సమయాల్లో మనం కూడా మన చేయూతను అందజేద్దాం.

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

పరీక్షల ఆందోళనతో ఫలితాలు తారుమారు కావచ్చు

- లయన్ కెప్టెన్: డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి, విశ్రాంత ప్రధానాచార్యులు

హైదరాబాద్, ఫిబ్రవరి 22:వార్షిక పరీక్షలు దగ్గరపడుతున్న వేళ కొందరు విద్యార్థినీవిద్యార్థుల్లో ఆందోళనలు, మానసిక ఒత్తిడులు పెరగడంతో వారి పరీక్షా ఫలితాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని రిటైర్డ్ ప్రిన్సిపల్, బీఎస్‌సి కెమిస్ట్రీ పాఠ్య పుస్తక రచయిత, ప్రముఖ కాలమిస్టు లయన్: కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు వేములవాడ ప్రభుత్వోన్న బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో "పరీక్షల ఒత్తిడిని అధిగమించడం ఎలా ?" అనే అంశంపై అవగాహన కల్పిస్తూ మానసిక ఒత్తిడి లేదా ఆందోళన పెరిగితే అతిగా చెమట పట్టడం, జీర్ణ సంబంధ సమస్యలు, వాంతులు, నిద్రలేమి, చికాకు, విచిత్ర ప్రవర్తన, శ్వాస ఇబ్బందులు, గుండె అతిగా కొట్టుకోవడం, తలనొప్పి, ఏకాగ్రత లోపం, బీపీ పెరగడం, ప్యానిక్ అటాక్ లాంటివి విద్యార్థుల్లో కనిపిస్తాయని తెలిపారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఆశావహ మానసిక పట్టుదల లేదా ఒత్తిడి అవసరమవుతుంది, కాల పట్టిక వేసుకొని ప్రతి సబ్జెక్టుకు తగిన సమయం కేటాయిస్తూ ఇష్టంగా చదివితే ఆశించిన దానికన్న మెరుగైన ఫలితాలు వస్తాయని తెలిపారు. తాను కూడా 50 ఏండ్ల క్రితం పాఠశాల విద్యార్థిగా గడించిన అనుభవాలను వివరిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో అర్హులైన ఉపాధ్యాయులు ఉంటారని, వారి బోధనపై దృష్టిని కేంద్రీకరించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ మన దినచర్య ఉదయం 4 లేదా 5 గంటలకు మొదలు కావాలని, రోజుకు కనీసం 8 గంటలు చదవడాన్ని అలవాటు చేసుకొని, క్రమశిక్షణతో ప్రతి గంటన్నరకు ఒక సారి స్వల్ప విరామం తీసుకుంటూ ప్రిపేర్ కావాలని సూచించారు.

ప్రభుత్వోన్నత పాఠశాల హెడ్ మాస్టర్, ఎంఐఎం బన్నాజీ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు కార్యక్రమ సమన్వయకర్త గోల్డెన్ శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ శంకర్ 275 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. సభాధ్యక్షత వహించిన బన్నాజీ మాట్లాడుతూ వేములవాడ బాలిక ప్రభుత్వ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశా లలో చదివి ఉన్నత స్థాయికి చేరిన ఇదే పాఠశాలకు అతిథిగా వచ్చి ఎంద రో ఇతర విద్యార్థులకు మార్గనిర్దేశనం చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి రచించిన పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి హెచ్ ఎం చేతుల మీదుగా అందించారు. కార్యక్రమ ముఖ్యఅతిథి డా మధుసూదన్ రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఘనంగా సన్మానించారు. అనంతరం పిల్లలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

ఆర్‌యూబీ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించండి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 22: ఆర్‌యూబీఆర్‌ఓబీ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశించారు. శనివారం బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో బల్దియా అధికారులతో ఆర్‌యూబీఆర్‌వోబీ నిర్మాణ పనుల గురించి సమీక్ష సమావేశం ఎమ్మెల్యే నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గౌతమ్ నగర్ రైల్వే క్రాసింగ్ వద్ద త్వరలోనే నిర్మించనున్న ఆర్‌యూబీ నిర్మాణం పనులు, ఆర్.కే పురం ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

మౌలాలి గుట్టపై నిర్మిస్తున్న ర్యాంప్ నిర్మాణ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని అన్నారు. రూ. 245 కోట్లు మంజూరయ్యాయని, ఆర్కే పురంలో ఆర్‌ఓబి, ఆర్‌యూబీ నిర్మాణాలు ప్రారంభించాలని అన్నారు. గౌతమ్ నగర్ ఆర్.యు.బి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకొని ప్రారంభించాలని అన్నారు. మౌలాలి గుట్ట పై నిర్మిస్తున్న ర్యాంప్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.

టెస్లా కోసం రంగంలోకి చంద్రబాబు బృందం..

అమరావతి, ఫిబ్రవరి 22:ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సారథ్యంలోని ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా భారత విఫణిలోకి అడుగు పెడుతోంది. భారత భూభాగంపై టెస్లా కార్ల తయారీకి కొంత సమయం పట్టినా? ఆ సంస్థ విదేశాల్లో తయారు చేస్తున్న వాహనాలు త్వరలోనే భారత రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. ఈ మేరకు దేశ రాజధాని ఢిల్లీతో పాటుగా ముంబైలోనూ టెస్లా షోరూమ్ ల ఏర్పాటు అప్పుడే ప్రారంభమైపోయింది. ఈ షోరూమ్ ల సిబ్బంది కోసం టెస్లా ప్రకటన విడుదల చేయడం, సిబ్బంది నియామక ప్రక్రియ ప్రారంభమైపోయింది కూడా. ఈ లెక్కన టెస్లా కార్ల ఉత్పత్తి భారత్ లో ప్రారంభం కావడం ఇక లాంఛనమేనని చెప్పక తప్పదు. ఈ క్రమంలో టెస్లా కార్ల ఉత్పత్తి ప్లాంట్ ను ఎగురవేసుకుపోయేందుకు దేశంలోని దాదాపుగా అన్ని రాష్ట్రాలు తమ వంతు యత్నాలను ముమ్మరం చేశాయి. అందులో ఏపీ జెట్ స్పీడుతో కదులుతోంది.

ఏపీలో టీడీపీ నేతృత్వంలోని కూటమి సర్కారు ఇటీవలే పాలనా బాధ్యతలు చేపట్టింది. అసలే అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ఈ ఐదేళ్లలో ఎలాగైనా గట్టెక్కించాలన్న లక్ష్యంతో సాగుతున్న టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ఈ 8 నెలల కాలంలోనే రూ. 7 లక్షల కోట్ల మేర పెట్టుబడులను రాష్ట్రానికి రాబట్టారు. రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలను ఆకర్షించే నిమిత్తం మంత్రి హోదాలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి గత ఏడాది చివరలో అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన టెస్లా కార్యాలయాన్ని సందర్శించారు. ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను ఆయన టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజాకు వివరించారు. తనేజా కూడా లోకేశ్ ప్రజెంటేషన్ పట్ల సానుకూలత వ్యక్తం చేశారు. దీనిపై టెస్లాలో అంతర్గత చర్చలు జరగినట్టు కూడా సమాచారం.

వాస్తవానికి టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తో చంద్రబాబు బంధం ఈనాటిది కాదు. 2014లో తెలుగు నేల విభజన జరిగిన తర్వాత ఏపీకి తొలి సీఎంగా చంద్రబాబే వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో అప్పుడే మస్క్ తో టచ్ లోకి వెళ్లిన చంద్రబాబు? టెస్లా చేత ఏపీలో రెండు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు దిశగా కీలక ఒప్పందాలు కూడా కుదుర్చుకున్నారు. ఈ లెక్కన పాత స్నేహ సంబంధాలను చంద్రబాబు ఓ సారి వెలికి తీస్తే.. టెస్లా కార్ల తయారీ ప్లాంట్ ను ఏపీకి తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే ఎంత స్నేహం, పాత పరిచయాలు ఉన్నా? ఏ కంపెనీ అయినా తన ప్లాంట్ ఏర్పాటుకు తగిన వనతి సౌకర్యాలను పరిశీలించకుండా ముందడుగు వేయలేదు కదా. ఈ విషయంలోనూ టెస్లాకు ఎలాంటి అవరోధాలు లేకుండా చంద్రబాబు బృందం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తోంది.

టెస్లా ముందుగా భారత్ లోకి తన వాహనాలను దిగుమతి చేయాలనుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పోర్టు అనుసంధానం ఉన్న ప్రాంతాలను టెస్లా పరిశీలిస్తోంది. ఏపీకి సుదీర్ఘమైన తీర ప్రాంతం సొంతం. అంతేకాకుండా ఇటీవలి కాలంలో ఈ తీరం వెంట లెక్కలేనన్ని పోర్టులు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ పోర్టుల సమీపంలో టెస్లా తన ఇంపోర్టెడ్ కార్లను నిలువ చేసుకునేందుకు భారీ స్థాయిలో స్థలాన్ని కేటాయించే దిశగా ఏపీ కదులుతోంది. అంతేకాకుండా సదరు ప్రదేశానికి కావలసిన మౌలిక వసతులన్నింటిని అందించేందుకు కూడా సిద్ధంగా ఉంది. ఇక ఉత్పత్తి ప్లాంట్ విషయానికి వస్తే అనంతపురం జిల్లాలో బాబు హయాంలో ఏర్పాటైన కియా కార్ల పరిశ్రమను ఉదాహరణగా చూపిస్తే సరిపోతుంది. ఈ అన్ని విషయాలతో ఓ సమగ్ర నివేదిక సిద్ధం చేసిన ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు (ఈడీబీ) టెస్లాతో చర్చల కోసం రంగంలోకి దిగిపోయిందట. అనువైన సమయంలో ఎంట్రీ ఇచ్చేందుకు చంద్రబాబుతో పాటు లోకేశ్ లు సదా సిద్ధంగా ఉన్నట్లుగా సమాచారం.

అస్సాంలోని గౌహతిలో జూమోయిర్ బినందిని (మెగా జూమోయిర్) 2025 కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఫిబ్రవరి 23 నుండి 25 వరకు మధ్యప్రదేశ్, బీహార్ మరియు అస్సాంలలో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 23న ఆయన మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాలో పర్యటించి మధ్యాహ్నం 2 గంటలకు బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు శంకుస్థాపన చేస్తారు. ఫిబ్రవరి 24న ఉదయం 10 గంటలకు, భోపాల్‌లో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2025ను ప్రధాని ప్రారంభిస్తారు. ఆ తర్వాత, అతను బీహార్‌లోని భాగల్‌పూర్‌కు వెళ్లి మధ్యాహ్నం 2:15 గంటలకు, పీఎం కిసాన్ పథకం యొక్క 19వ విడతను విడుదల చేస్తాడు మరియు బీహార్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, దేశానికి అంకితం చేస్తాడు. ఇంకా అతను గౌహతికి వెళతారు మరియు సాయంత్రం 6 గంటలకు, అతను జుమోయిర్ బినందిని (మెగా జుమోయిర్) 2025 కార్యక్రమానికి హాజరవుతారు. ఫిబ్రవరి 25న ఉదయం 10:45 గంటలకు గౌహతిలో అడ్వాంటేజ్ అస్సాం 2.0 ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2025ను ప్రధాని ప్రారంభిస్తారు. మధ్యప్రదేశ్

ఛతర్‌పూర్ జిల్లా, గర్హా గ్రామంలో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందజేస్తూ, రూ. 200 కోట్లకు పైగా విలువైన క్యాన్సర్ ఆసుపత్రిలో నిరుపేద క్యాన్సర్ రోగులకు ఉచిత చికిత్స అందించడంతోపాటు అత్యాధునిక యంత్రాలతో పాటు నిపుణులైన వైద్యులు కూడా ఉంటారు.

భోపాల్‌లో రెండు రోజుల గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ (ఉమా) 2025ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభిస్తారు. మధ్యప్రదేశ్‌ను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా స్థాపించడానికి ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తూ, ఉమా డిపార్ట్‌మెంటల్ సమ్మిట్‌లను కలిగి ఉంటుంది; ఫార్మా మరియు వైద్య పరికరాలు, రవాణా మరియు లాజిస్టిక్స్, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం మరియు ఓఓఇ లపై ప్రత్యేక సెషన్‌లు. గ్లోబల్ సౌత్ కంట్రీస్ కాన్ఫరెన్స్, లాటిన్ అమెరికా మరియు కరేబియన్ సెషన్ వంటి అంతర్జాతీయ సెషన్‌లు మరియు కీలక భాగస్వామ్య దేశాల కోసం ప్రత్యేక సెషన్‌లు కూడా ఇందులో ఉంటాయి.

సమ్మిట్ సందర్భంగా మూడు ప్రధాన పారిశ్రామిక ప్రదర్శనలు జరుగుతాయి. ఆటో షో మధ్యప్రదేశ్ యొక్క ఆటోమోటివ్ సామర్థ్యాలు మరియు భవిష్యత్ మొబిలిటీ పరిష్కారాలను ప్రదర్శిస్తుంది. టెక్స్‌టైల్ మరియు ఫ్యాషన్ ఎక్స్‌పో సాంప్రదాయ మరియు ఆధునిక వస్త్ర తయారీలో రాష్ట్ర నైపుణ్యాన్ని హైలైట్ చేస్తుంది. "ఒక జిల్లా-ఒక ఉత్పత్తి" (ఓఒఖ) గ్రామం రాష్ట్రం యొక్క ప్రత్యేక నైపుణ్యం మరియు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శిస్తుంది.

60కి పైగా దేశాలకు చెందిన ప్రతినిధులు, వివిధ అంతర్జాతీయ సంస్థల అధికారులు, భారతదేశానికి చెందిన 300 మందికి పైగా ప్రముఖ పరిశ్రమాధిపతులు మరియు విధాన రూపకర్తలు సమ్మిట్‌లో పాల్గొంటారు.

బీహార్‌లో ప్రధాని

రైతు సంక్షేమం కోసం ప్రధాని కట్టుబడి ఉన్నారు. దీనికి అనుగుణంగా భాగల్‌పూర్‌లో ఆయన పలు కీలక కార్యక్రమాలు చేపట్టనున్నారు. భాగల్‌పూర్‌లో పీఎం కిసాన్ 19వ విడతను ఆయన విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతులు నేరుగా రూ. 21,500 కోట్లకు పైగా ఆర్థిక ప్రయోజనాలను పొందనున్నారు.

రైతులు తమ ఉత్పత్తులకు మెరుగైన వేతనం పొందేలా చూడటంపై ప్రధాన మంత్రి గణనీయమైన దృష్టి సారించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, 2020 ఫిబ్రవరి 29న, అతను 10,000 ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఈఖూ) ఏర్పాటు మరియు ప్రమోషన్ కోసం సెంట్రల్ సెక్టార్ స్కీమ్‌ను ప్రారంభించాడు, ఇది రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సమిష్టిగా మార్కెట్ చేయడానికి మరియు ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ఐదేళ్లలో, రైతుల పట్ల ప్రధానమంత్రి యొక్క ఈ నిబద్ధత నెరవేరింది, ఈ కార్యక్రమం సందర్భంగా దేశంలో 10,000వ ఈఖూ ఏర్పాటు యొక్క మైలురాయిని ఆయన గుర్తు చేశారు.

రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద నిర్మించిన మోతీహరిలో దేశీయ జాతుల కోసం ఎక్సలెన్స్ సెంటర్‌ను ప్రధాని ప్రారంభిస్తారు. అత్యాధునిక ఎఎఈ సాంకేతికతను పరిచయం చేయడం, మరింత ప్రచారం కోసం దేశీయ జాతుల శ్రేష్ఠమైన జంతువులను ఉత్పత్తి చేయడం మరియు ఆధునిక పునరుత్పత్తి సాంకేతికతలో రైతులు మరియు నిపుణులకు శిక్షణ ఇవ్వడం దీని ప్రధాన లక్ష్యాలు. 3 లక్షల మంది పాల ఉత్పత్తిదారులకు వ్యవస్థీకృత మార్కెట్‌ను సృష్టించే లక్ష్యంతో బరౌనిలో పాల ఉత్పత్తి ప్లాంట్‌ను కూడా ఆయన ప్రారంభిస్తారు.

కనెక్టివిటీ మరియు మౌలిక సదుపాయాలను పెంపొందించాలనే తన నిబద్ధతకు అనుగుణంగా, ప్రధాన మంత్రి రూ. 526 కోట్ల విలువైన వారిసలిగంజ్ - నవాడ - తిలయా రైలు సెక్షన్‌ను మరియు ఇస్మాయిల్‌పూర్ - రఫీగంజ్ రోడ్ ఓవర్ బ్రిడ్జిని రెట్టింపు చేయడాన్ని కూడా జాతికి అంకితం చేస్తారు.

అస్సాంలో ప్రధాని

అస్సాం టీ ట్రైబ్ మరియు అస్సాంలోని ఆదివాసీ కమ్యూనిటీలకు చెందిన జుమోయిర్ డ్యాన్స్‌లో 8,000 మంది ప్రదర్శకులు పాల్గొనే అద్భుతమైన సాంస్కృతిక కోలాహలం అయిన జుమోయిర్ బినందిని (మెగా జుమోయిర్) 2025లో ప్రధాన మంత్రి పాల్గొంటారు. మెలాంజ్. మెగా జుమోయిర్ ఈవెంట్ టీ పరిశ్రమ యొక్క 200 సంవత్సరాలకు మరియు అస్సాంలో 200 సంవత్సరాల పారిశ్రామికీకరణకు ప్రతీక.

ఫిబ్రవరి 25 నుండి 26 వరకు నిర్వహించే అడ్వాంటేజ్ అస్సాం 2.0 ఇన్వెస్ట్‌మెంట్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2025 ను కూడా ఖఓ గౌహతిలో ప్రారంభిస్తారు. ఇది ప్రారంభ సెషన్, ఏడు మంత్రివర్గ సమావేశాలు మరియు 14 నేపథ్య సెషన్‌లను కలిగి ఉంటుంది. 240 మంది ఎగ్జిబిటర్లను కలిగి ఉన్న పారిశ్రామిక పరిణామం, ప్రపంచ వాణిజ్య భాగస్వామ్యాలు, అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలు మరియు శక్తివంతమైన ఓఓఇ రంగంపై దృష్టి సారించి, రాష్ట్ర ఆర్థిక ప్రకృతి దృశ్యాన్ని వివరించే సమగ్ర ప్రదర్శన కూడా ఇందులో ఉంటుంది.

వివిధ అంతర్జాతీయ సంస్థలు, గ్లోబల్ లీడర్లు మరియు పెట్టుబడిదారులు, విధాన రూపకర్తలు, పరిశ్రమ నిపుణులు, స్టార్టప్‌లు మరియు విద్యార్థులు సమ్మిట్‌లో పాల్గొంటారు.

సర్వేలో ప్రతి ఒక్కరు పేర్లను నమోదు చేసుకోవాలి : బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మి

మేడ్చల్, ఫిబ్రవరి 22 : సమగ్ర కుల గణన సర్వేలో పాల్గొనని వారు తమ పేర్లను సర్వేలో నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మి సూచించారు. నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలలో శనివారం నాడు బీసీ కమిషన్ సభ్యులు పర్యటించి గతంలో నిర్వహించిన సర్వే వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో ఎన్యూమరేటర్స్‌తో నిర్వహించిన సమావేశంలో అమె మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహించిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కులగణన సర్వేలో మిగిలిపోయిన కుటుంబాల వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించినందున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కుటుంబం వినియోగించుకునేలా సర్వే చేయాలని సూచించారు. దేశంలోనే మొట్టమొదట తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టిందని ఇంకా కొన్ని కుటుంబాలు సర్వేలో మిగిలిపోయినందున బీసీ కమిషన్ తరపున కూడా వారికి అవగాహన కల్పించి పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు, అన్ని కుల సంఘాలు పాల్గొనేల చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమావేశం అనంతరం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ కాలనీలో సర్వేలో వివరాలు ఇవ్వటానికి నిరాకరించిన కుటుంబం ఇంటికి వెళ్లి సర్వేపై వారికి ఉన్న అనుమానాలు వివరించి వారి నుంచి సర్వే వివరాలు తీసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఝాన్సీ, మున్సిపల్ మేనేజర్లు చంద్రశేఖర్, వెంకటేశం, వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్యుమరేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

బోరబండ మల్లన్న స్వామి జాతర షురూ..

హైదరాబాద్, ఫిబ్రవరి 22: బోరబండ మల్లన్న స్వామి జాతర శనివారం గంగ తెప్పోత్సవంతో మొదలైంది. సైట్-2లోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగుతాయి. ఆదివారం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కల్యాణం, గొలుసు తెంపుట, బోనాలు, అన్నదానం తదితర కార్యక్రమాలు కొనసాగుతాయి. సోమవారం నాగవెల్లితో జాతర ముగియనుంది.

తొలి రోజు పూజా, గంగ తెప్పోత్సవం కార్యక్రమాల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు మానుక మహేశ్ యాదవ్, మేరిగే శివన్నాయదవ్, ఆంజనేయులు యాదవ్, బత్తిరాజు వీరేశ్ యాదవ్, మేకల శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఏటా శివరాత్రి ముందు ఈ జాతరను జరపటం ఆనవాయితీగా వస్తున్నది. మల్లికార్జున స్వామి పురాతన ఆలయం స్థానంలో 2 ఏండ్ల క్రితం నూతన ఆలయాన్ని నిర్మించటం జరిగింది.

యూసుఫ్‌గూడలో మైనర్లకు సిగరెట్ల విక్రయం.. ఇద్దరిపై కేసు నమోదు

హైదరాబాద్, ఫిబ్రవరి 22:మైనర్లకు సిగరెట్లను విక్రయిస్తున్న ఇద్దరు కిరాణాషాపు నిర్వాహకులపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.

వివరాల్లోకి వెళ్తే.. యూసుఫ్‌గూడ సమీపంలోని వెంకటగిరిలో ఉన్న వలు కిరాణాషాపుల్లో మైనర్లకు సిగరెట్లను అమ్ముతున్నారంటూ సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు నిఘా పెట్టారు. వెంకటగిరి ఎస్‌బీఐ ముందు కిరాణాషాపు నిర్వాహకురాలు గంధం ప్రమీల మైనర్లకు సిగరెట్లు విక్రయిస్తుండగా పోలీసులు ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమెపై కేసు నమోదు చేశారు. షాపులో నుంచి రూ. 6వేల విలువైన సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు.

అదే ప్రాంతంలో కిరాణాషాపు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్‌రావు అనే వ్యక్తి కూడా మైనర్లకు సిగరెట్లు విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అతనిపై కూడా కేసు నమోదు చేశారు. రూ. 3వేల విలువైన సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు.



మరాఠీ భాషలో భక్తి ఉద్యమం ద్వారా మహారాష్ట్రలోని అనేక మంది సాధువులు సమాజానికి కొత్త దిశను చూపించారు: ప్రధాని

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:ఈరోజు న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న మరాఠీ భాషా మహోత్సవ కార్యక్రమానికి మరాఠీలందరికీ స్వాగతం పలికారు. అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనం ఒక భాష లేదా ప్రాంతానికి పరిమితం కాదని, సమ్మేళనం స్వాతంత్ర్య పోరాట సారాంశంతో పాటు మహారాష్ట్ర మరియు దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉందని ఆయన అన్నారు.

అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనం 1878లో మొదటి ఎడిషన్ నుండి ఇప్పటి వరకు 147 సంవత్సరాల భారతదేశ ప్రయాణానికి సాక్షిగా నిలిచిందని, శ్రీ మహాదేవ్ గోవింద్ రనడే, శ్రీ హరి నారాయణ్ ఆప్టే, శ్రీ మాధవ్ శ్రీహరి అనే, శ్రీ శివరామ్ పరాంజ్‌పే, శ్రీ వీర్ సంవర్కర్, శ్రీ వీర్ సంవర్కర్ వంటి ప్రముఖులు అధ్యక్షత వహించారని శ్రీ మోదీ అన్నారు. ఈ గర్వకారణమైన సంప్రదాయంలో భాగం కావాలని శ్రీ శరద్ పవార్ ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా మరియు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మరాఠీ ఔత్సాహికులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

ఈరోజు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం అని హైలైట్ చేస్తూ, మరాఠీ భాష గురించి ఆలోచించినప్పుడు సంత్ జ్ఞానేశ్వర్ శ్లోకాలు గుర్తుకు రావడం చాలా సహజమని ప్రధాని వ్యాఖ్యానించారు. సంత్ జ్ఞానేశ్వరుని శ్లోకాన్ని పఠిస్తూ, మరాఠీ భాష అమృతం కంటే తియ్యనిదని, అందుకే మరాఠీ భాష మరియు సంస్కృతి పట్ల ఆయనకున్న ప్రేమ మరియు ఆప్యాయత అపారమని శ్రీ మోదీ వివరించారు. ఈ కార్యక్రమంలో తనకు మరాఠీ పండితుల అంత ప్రావీణ్యం లేకపోయినా, మరాఠీ నేర్చుకోవడానికి తాను ఎప్పుడూ నిరంతరం కృషి చేస్తూనే ఉన్నానని ప్రధాని వినమ్రంగా తెలియజేసారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం 350వ వార్షికోత్సవం, పుణ్యశ్లోకం అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి, అంబేద్‌సాహెబ్‌ల కృషితో మన రాజ్యాంగం 75వ వార్షికోత్సవం జరుపుకుంటున్న తరుణంలో ఈ సమ్మేళనం జరుగుతోందని శ్రీ మోదీ హైలైట్ చేశారు. శతాబ్ది క్రితం మరాఠీ విశిష్ట వ్యక్తి మహారాష్ట్ర గడ్డపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఖీూ) విత్తనాన్ని నాటినందుకు గర్విస్తున్న శ్రీ మోదీ, నేడు శతాబ్ది సంవత్సరాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అది విశాలమైన వృక్షంగా ఎదిగిందని హైలైట్ చేశారు. గత 100 సంవత్సరాలుగా, ఆర్ఎస్ఎస్ తన సాంస్కృతిక ప్రయత్నాల ద్వారా వేదాల నుండి వివేకానంద వరకు భారతదేశం యొక్క గొప్ప సంప్రదాయం మరియు సంస్కృతిని కొత్త తరానికి ముందుకు తీసుకువెళ్లిందని ఆయన ఉద్ఘాటించారు. దేశం కోసం జీవించడానికి ఆర్ఎస్ఎస్ స్ఫూర్తిని పొందడం తన అదృష్టం అని, లక్షలాది మంది ఇతరులతో పాటుగా ఆయన పేర్కొన్నారు. మరాఠీ భాష మరియు సంప్రదాయంతో అనుసంధానం అయ్యే అవకాశం ఆర్ఎస్ఎస్ ద్వారానే ఉందని ప్రధాని అంగీకరించారు.

కొన్ని నెలల క్రితమే మరాఠీకి శాస్త్రీయ భాష హోదా లభించిందని, దీని కోసం భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా 12 కోట్ల మందికి పైగా మరాఠీ మాట్లాడేవారు ఈ గుర్తింపు కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారని ఆయన హైలైట్ చేశారు. ఈ పనిని సాధించే అవకాశం లభించడం తన జీవితంలో గొప్ప అదృష్టంగా భావించాడు.

"భాష అనేది కేవలం కమ్యూనికేషన్ మాధ్యమం మాత్రమే కాదు, మన సంస్కృతికి వాహకం" అని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. సమాజంలో భాషలు పుట్టుకొస్తున్నాయని, వాటిని రూపుమాపడంలో కూడా కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మరాఠీ మహారాష్ట్ర మరియు దేశంలోని అనేక మంది వ్యక్తుల ఆలోచనలకు వ్యక్తీకరణను అందించిందని, మన సాంస్కృతిక అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన హైలైట్ చేశారు. మరాఠీ భాష యొక్క ప్రాముఖ్యతపై సమర్త్ రాందాస్ జీ మాటలను ఉటంకిస్తూ, "మరాఠీ పూర్తి భాష, శౌర్యం, అందం, సున్నితత్వం, సమానత్వం, సామరస్యం, ఆధ్యాత్మికత మరియు ఆధునికతను కలిగి ఉంది" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. మరాఠీలో భక్తి, బలం మరియు తెలివి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. భారతదేశానికి ఆధ్యాత్మిక శక్తి అవసరమైనప్పుడు, మహారాష్ట్రలోని గొప్ప సాధువులు ఋషుల జ్ఞానాన్ని మరాఠీలో అందుబాటులోకి తెచ్చారని శ్రీ మోదీ సూచించారు. మరాఠీలో భక్తి ఉద్యమం ద్వారా సమాజానికి కొత్త దిశను చూపిన సంత్ జ్ఞానేశ్వర్, సంత్ తుకారాం, సంత్ రామదాస్, సంత్ నామ్‌దేవ్, సంత్ తుకోజీ మహారాజ్, గాడ్గే బాబా, గోరా కుంభార్ మరియు బహినాబాయిల సేవలను ఆయన ప్రశంసించారు. ఆధునిక కాలంలో, శ్రీ గజానన్ దిగంబర్ మడ్గుల్కర్ మరియు శ్రీ సుధీర్ ఫడ్కే యొక్క గీత్ రామాయణం యొక్క ప్రభావాన్ని ప్రధాన మంత్రి హైలైట్ చేశారు.

భారత్-జపాన్ జాయింట్ మిలిటరీ ఎక్సర్‌సైజ్-ధర్మ గార్డియన్ కోసం భారత సైన్యం బృందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:భారత దేశం-జపాన్ జాయింట్ మిలిటరీ ఎక్సర్సైజ్ ధర్మ గార్డియన్ 6వ ఎడిషన్ కోసం భారత ఆర్మీ బృందం ఈరోజు బయలుదేరింది. ఈ వ్యాయామం 2025 ఫిబ్రవరి 24 నుండి మార్చి 9 వరకు జపాన్‌లోని ఈస్ట్ ఫుజి మ్యాన్యువర్ ట్రైనింగ్ ఏరియాలో నిర్వహించబడుతోంది. ఎక్సర్‌సైజ్ ధర్మ గార్డియన్ అనేది భారతదేశం మరియు జపాన్‌లలో ప్రత్యామ్నాయంగా నిర్వహించబడే వార్షిక కార్యక్రమం. ఇదే వ్యాయామం యొక్క చివరి ఎడిషన్ ఫిబ్రవరి-మార్చి 2024లో రాజస్థాన్‌లో నిర్వహించబడింది.

120 మంది సిబ్బందితో కూడిన భారత బృందం ప్రధానంగా మద్రాస్ రెజిమెంట్‌లోని బెటాలియన్‌కు చెందిన దళాలతో పాటు ఇతర ఆయుధాలు మరియు సేవలకు చెందిన దళాలచే ప్రాతినిధ్యం వహిస్తుంది. జపాన్ గ్రౌండ్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ (ఏఉ ూఆఉ) దళం, అదే విధమైన బలాన్ని కలిగి ఉంటుంది, 34వ పదాతిదళ రెజిమెంట్ ప్రాతినిధ్యం వహిస్తుంది.

యుఎన్ ఆదేశం ప్రకారం ఉమ్మడి పట్టణ యుద్ధం మరియు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను చేపట్టేటప్పుడు రెండు దళాల మధ్య పరస్పర చర్యను మెరుగుపరచడం ఈ వ్యాయామం యొక్క లక్ష్యం. వ్యాయామం అధిక స్థాయి శారీరక దృఢత్వం, ఉమ్మడి ప్రణాళిక మరియు ఉమ్మడి వ్యూహాత్మక కసరత్తులపై దృష్టి పెడుతుంది.

పకడ్బందీగా ఎన్నికల విధులు.. విధిగా సమయపాలన పాటించాలి : కలెక్టర్ జితేష్ వి పాటిల్

ఖమ్మం, ఫిబ్రవరి 22: ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సిబ్బందికి సూచించారు. ఇవాళ ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఫిబ్రవరి 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ, ఏపీఓలకు రెండో విడత శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి పోలింగ్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల ముందు రోజే సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకొని అక్కడ తమకి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఓటర్ల జాబితా, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎలక్షన్ సామాగ్రి అన్ని పరిశీలించుకోవాలని అన్నారు.

ఫిబ్రవరి 26వ తేదీన ఉదయం కొత్తగూడెంలోని శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఉంటుందని, ఆ రోజు అందరూ విధిగా సమయపాలన పాటించి మీకు సంబంధించినటువంటి పోలింగ్ సామాగ్రిని తీసుకొని కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లవలసిందిగా ఆదేశించారు. ఫిబ్రవరి 27 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ఉంటుందని తెలిపారు.

ఆఖరి ఓటర్ ఓటు వేసిన తర్వాత..

పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియజేయడం, క్రాస్ చెక్ చేసుకోవటం, నాలుగు గంటలకు ఆఖరి ఓటర్ ఓటు వేసిన తర్వాత బాక్సులు అన్నీ సీల్ చేసి నేరుగా నల్గొండ కలెక్టరేట్ కు అందజేయాలని తెలిపారు. పోలింగ్ అధికారులు అందరూ బాధ్యతగా ఎన్నికల విధులను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలన్నారు. రహస్య ఓటింగ్ పద్ధతిలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలను నిర్వహించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్‌లు దార ప్రసాద్, రంగ ప్రసాద్, జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనీ పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చార్‌ధామ్ యాత్రకు వెళ్లేవారికి గుడ్‌న్యూస్..

హైదరాబాద్ నుంచి భారత్ గౌరవ్ ట్రైన్

హైదరాబాద్, ఫిబ్రవరి 22:చార్‌ధామ్ యాత్రకు వెళ్లాలనుకునే యాత్రికుల కోసం మొదటి "భారత్ గౌరవ్ ట్రైన్" అందుబాటులోకి తీసుకొచ్చినట్లు టూర్ టైమ్స్ రీజనల్ మేనేజర్ రమేశ్ తెలిపారు. ఉత్తరాఖండ్ ప్రభుత్వ యూనిట్ గఢ్వాల్ మండల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ పీఆర్ఓ వీరేందర్ సింగ్ రాణాతో కలిసి శనివారం బేగంపేటలోని హోటల్ హరిత ప్లాజాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.

మే 8వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ భారత్ గౌరవ్ రైలులో 16 రోజుల యాత్ర కొనసాగుతుందని రమేశ్ తెలిపారు. ఈ ప్రత్యేక రైలులో హరిద్వార్, యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ క్షేత్రాల సందర్శన ఉంటుందని అన్నారు. భారతదేశపు అగ్రశ్రేణి పర్యాటక రైలు ఆపరేటర్ టూర్ టైమ్స్ సొంత రైలులో జరిగే ఈ యాత్ర 600 మంది ప్రయాణికులతో వెళ్తున్నదని పేర్కొన్నారు. రైలులో అందుబాటులో ఉన్న ప్యాంట్రీ, హౌస్ కీపింగ్, సీసీ కెమెరాలు, సెక్యూరిటీ సేవలు యాత్రికులకు గుర్తుండిపోతాయని రమేశ్ అయ్యంగార్ తెలిపారు.

రైలు ప్రయాణంతో పాటు ఆయా క్షేత్రాలను సందర్శిస్తున్న సమయంలో కూడా చక్కటి భోజన, వసతి సౌకర్యంతో పాటు రవాణా సదుపాయాలను కూడా ఉత్తరాఖండ్ ప్రభుత్వం యాత్రికులకు అందుబాటులో ఉంచిందని అన్నారు. భారత గౌరవ్ రైలులో చార్‌ధామ్ యాత్ర చేయాలనుకునే వారు మరింత సమాచారం కోసం బేగంపేటలోని హోటల్ హరిత ప్లాజాలోని టూర్ టైమ్స్ కార్యాలయంలో లేదా www.tourtimes.in ని సంప్రదించవచ్చని సూచించారు.

'దేశ్ కా ప్రకృతి పరిరక్షణ అభియాన్' మొదటి దశ చారిత్రక ఐదు గిన్నిస్ ప్రపంచ రికార్డులతో ముగిసింది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:భారతదేశానికి ఒక చారిత్రాత్మక మైలురాయిలో, దేశ్ కా ప్రకృతి పరిరక్షణ అభియాన్ అపూర్వమైన ఐదు గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లను సాధించింది, సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కోసం దేశం యొక్క అంకితభావాన్ని మరియు ఆయుర్వేదానికి పెరుగుతున్న ప్రపంచ గుర్తింపును హైలైట్ చేస్తుంది. భారత ప్రభుత్వంలోని ఆయుష్ మంత్రిత్వ శాఖ మద్దతుతో నేషనల్ కమీషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ (ఐఅఎూఓ), మొదటిది పూర్తయినట్లు గుర్తుగా ముగింపు వేడుకను ముగించింది.

ఒక వారంలో ఆరోగ్య ప్రచారానికి అందిన అత్యధిక ప్రతిజ్ఞలు: 6,004,912 ప్రతిజ్ఞలతో, 14,571 కనీస అవసరాన్ని అధిగమించి, మునుపటి రికార్డ్ హోల్డర్ లేనందున కొత్త గ్లోబల్ బెంచ్‌మార్క్ సెట్ చేయబడింది.

ఒక నెలలో ఆరోగ్య ప్రచారానికి అందిన అత్యధిక ప్రతిజ్ఞలు: 13,892,976 ప్రతిజ్ఞలతో, చైనాలోని షెన్‌జెన్‌లోని గ్వాంగ్‌డాంగ్‌లో సిగ్నా ఉ అఉ్ః లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (చైనా) కలిగి ఉన్న 58,284 హామీల మునుపటి రికార్డును అధిగమించింది.

హెల్త్ క్యాంపెయిన్ కోసం అందిన అత్యధిక వాగ్దానాలు: మొత్తంగా 13,892,976 ప్రతిజ్ఞలతో, జిఫి ఎఫ్‌డిసి లిమిటెడ్ (ఇండియా) కలిగి ఉన్న 569,057 హామీల మునుపటి రికార్డును అధిగమించింది.

డిజిటల్ సర్టిఫికేట్‌ను ప్రదర్శించే వ్యక్తుల యొక్క అతిపెద్ద ఆన్‌లైన్ ఫోటో ఆల్బమ్: 62,525 ఫోటోలతో, యాక్సెంచర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇండియా) కలిగి ఉన్న 29,068 ఫోటోల మునుపటి రికార్డును బద్దలు కొట్టింది.

ఒకే వాక్యాన్ని చెప్పే వ్యక్తుల యొక్క అతిపెద్ద ఆన్‌లైన్ వీడియో ఆల్బమ్: 12,798 వీడియోలతో, ఫేభరారీ, రాహుల్ కులకర్ణి మరియు నీలం ఎడ్లబద్కర్ (భారతదేశం) కలిగి ఉన్న 8,992 వీడియోల మునుపటి రికార్డును అధిగమించింది.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ న్యాయనిరేత, మిస్టర్ రిచర్డ్ విలియమ్స్ స్టెనింగ్ మొత్తం ఐదు రికార్డులను విజయవంతంగా పూర్తి చేసినట్లు అధికారికంగా ప్రకటించారు. ఆయన సర్టిఫికెట్లను కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) శ్రీ ప్రతాప్‌రావు జాదవ్‌కు అందించారు.

ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ ప్రకాష్ అబిత్కర్, వైద్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేష్ కోటేచా, నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ (ఐఅఎూఓ) వైద్య జయంత్ దేవ్‌పూజర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ మంత్రిత్వ శాఖకు సంబంధించిన కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) శ్రీ ప్రతాప్‌రావు జాదవ్ అన్ని ఆయుష్ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల అభివృద్ధికి మంత్రిత్వ శాఖ యొక్క తిరుగులేని నిబద్ధతను హైలైట్ చేశారు. ఆయుర్వేదం మరియు ఆయుష్ పద్ధతులను విస్తరించేందుకు తీసుకుంటున్న వివిధ చర్యలను ఆయన వివరించారు, ప్రచారం విజయవంతానికి దోహదపడిన ఆయుర్వేద రంగంలోని ప్రతి వ్యక్తి అంకితభావం మరియు కృషిని కొనియాడారు.

మహారాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ ప్రకాష్ అబిత్కర్ ఆయుర్వేదాన్ని పునఃస్థాపించడానికి ఈ ప్రచారం ఒక ముఖ్యమైన ముందడుగు అని నొక్కిచెప్పారు మరియు ఆయుర్వేదాన్ని ప్రధాన స్రవంతి ప్రజారోగ్య సేవల్లో భాగంగా చేయడంలో మహారాష్ట్ర యొక్క క్రియాశీల సహకారానికి హామీ ఇచ్చారు.

ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి పద్మశ్రీ వైద్య రాజేష్ కోటేచా మాట్లాడుతూ, ఆయుష్ మంత్రి మార్గదర్శకత్వంలో, మంత్రిత్వ శాఖ కేవలం రెండు నెలల్లో ఆరు ప్రపంచ రికార్డులను నెలకొల్పిందని, ఇది స్వయంగా సాధించిన ఘనత అని అన్నారు. మంత్రి నాయకత్వంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రగతి పథంలో కొత్త శిఖరాలకు చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

నాలుగో రోజుకు చేరిన బ్రహ్మోత్సవాలు- పోటెత్తుతున్న భక్త జనం

కర్నూలు, ఫిబ్రవరి 22: శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా నాల్గవ రోజైన శనివారం ఉదయం శ్రీ స్వామిఅమ్మ వార్లకు విశేషపూజలు నిర్వహించారు. లోక కల్యాణం కోసం రుద్రహోమం, చండీహోమం, జపాలు, పారాయణలు నిర్వహించడం జరిగింది.

ఇక ఉదయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, కాణిపాకం తరపున శనివారం ఉదయం పట్టువస్త్రాలను సమర్పించారు. కాణిపాక దేవస్థానం తరుపున ఆ దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె. పెంచలకిషోర్ ఈ పట్టువస్త్రాలను సమర్పించారు.

ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి ఈ దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు, శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాణిపాక దేవస్థాన అధికారులు, అర్చకులు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేశారు.

ఈ కార్యక్రమంలో కాణిపాకదేవస్థాన స్థానాచార్యులు ఫణికుమారశర్మ, అర్చకస్వాములు గణేశ్ గురుకుల్, వేదపండితులు అభిరామ, అన్నమూర్జయ్య, పర్యవేక్షకులు కె. కోదండపాణి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాలలో స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాలలో శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకోవడం వలన ఎంతో ఆధ్యాత్మికానుభూతి కలిగిందన్నారు.

కాణిపాక దేవస్థానం తరుపున శివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు.

ఇక సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున శ్రీ స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు.

ఇక నేటి సాయంత్రం మయూరవాహనసేవలో స్వామి అమ్మవార్ల తరించనున్నారు. సాయంకాలం గ్రామోత్సవం నిర్వహించనుండగా ఇందులో పలు సంప్రదాయ జానపద కళారూపాల ప్రదర్శన ఉంటుంది. ఆలయ దక్షిణమాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద, పుష్కరిణి వేదిక వద్ద, శివదీక్షా శిబిరాల వేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణను ప్రత్యేకంగా చేపట్టనున్నారు.

కేసీఆర్ తీసుకొచ్చిన పథకాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే ముఠా గోపాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 22: కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శనివారం రాంనగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ బస్తీలోని కమిటీ హాల్లో.. రూపుల వసంతా దయానంద్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ రాజశ్రీ వివేక్, రామంతపూర్ మెడి ఐ కేర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీ ఇచ్చిన పథకాలతో పాటు,, ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అనేక పథకాలను అమలు చేశారని గుర్తుచేశారు. అందులో కంటి వెలుగు లాంటి పథకం దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని తెలిపారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడం లేదని విమర్శించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన నిర్వాహకులను ఈ సందర్భంగా ముఠా గోపాల్ అభినందించారు. డాక్టర్ ప్రసన్నకుమార్, డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరంలో భాగంగా వంద మందికిపైగా రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు అర్, వివేక్. శ్రీరామ్‌నగర్ బస్తీ వాసులు వాసులు పాల్గొన్నారు.

20 ఏళ్లు ముందే రాజకీయాల్లోకి వచ్చి ఉంటే మరోలా ఉండేది : కమల్‌హాసన్

చెన్నై, ఫిబ్రవరి 22: తాను రెండు దశాబ్దాలు ముందుగానే రాజకీయ ప్రవేశం చేసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ అన్నారు. రాజకీయంగా తానెంతో ఉన్నత స్థితిలో ఉండేవాడినని చెప్పారు. అప్పట్లో రాజకీయాల్లోకి రాకుండా వెనుకంజ వేయటమే తన మొదటి ఓటమి అని ఆయన తెలిపారు. తన పార్టీ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఆళ్వార్‌పేటలోని పార్టీ కార్యాలయంలో ఆయన జెండా ఎగురవేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన రాజకీయ పయనంలో అభిమానులు వేరు, ఓటర్లు వేరు అనే విషయాన్ని గ్రహించగలిగానని కమల్‌హాసన్ చెప్పారు. పార్టీకి చివరి ఓటరు ఉన్నంత వరకు తమ పార్టీ సేవలు కొనసాగిస్తామని అన్నారు. ఇరవై ఏళ్ల క్రితం తాను రాజకీయ ప్రవేశం చేసి ఉండాలని, అప్పట్లో తగు నిర్ణయం తీసుకుని ఉంటే తాను రాజకీయాల్లో ఉన్నతస్థితిలో ఉండేవాడిని అభిప్రాయ పడ్డారు.

ఇక తమిళ భాష గురించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరినీ సమైక్యపరిచేది తమిళ భాషేనని, తాను ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోతుండటానికి కారణం తమిళ ప్రజలేనని కమల్ చెప్పారు. ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన తమిళభాషను ఎవరూ కిందకు దించలేరని అన్నారు. అదేవిధంగా ఈ ఏడాది పార్లమెంటులో తొలిసారి పార్టీ వాణి వినిపించనుందని అన్నారు. ఎందుకంటే ఈ ఏడాది జూలైలో తమిళనాడులోని కొన్ని రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి.

అస్సాంలోని గౌహతిలో జూమోయిర్ బినందిని (మెగా జూమోయిర్) 2025 కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఫిబ్రవరి 23 నుండి 25 వరకు మధ్యప్రదేశ్, బీహార్ మరియు అస్సాంలలో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 23న ఆయన మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాలో పర్యటించి మధ్యాహ్నం 2 గంటలకు బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు శంకుస్థాపన చేస్తారు. ఫిబ్రవరి 24న ఉదయం 10 గంటలకు, భోపాల్‌లో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2025ను ప్రధాని ప్రారంభిస్తారు. ఆ తర్వాత, అతను బీహార్‌లోని భాగల్‌పూర్‌కు వెళ్లి మధ్యాహ్నం 2:15 గంటలకు, పీఎం కిసాన్ పథకం యొక్క 19వ విడతను విడుదల చేస్తాడు మరియు బీహార్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, దేశానికి అంకితం చేస్తాడు. ఇంకా అతను గౌహతికి వెళతారు మరియు సాయంత్రం 6 గంటలకు, అతను జుమోయిర్ బినందిని (మెగా జుమోయిర్) 2025 కార్యక్రమానికి హాజరవుతారు. ఫిబ్రవరి 25న ఉదయం 10:45 గంటలకు గౌహతిలో అడ్వాంటేజ్ అస్సాం 2.0 ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2025ను ప్రధాని ప్రారంభిస్తారు.

మధ్యప్రదేశ్‌లో ప్రధానమంత్రి ఛతర్‌పూర్ జిల్లా, గర్హా గ్రామంలో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందజేస్తూ, రూ. 200 కోట్లకు పైగా విలువైన క్యాన్సర్ ఆసుపత్రిలో నిరుపేద క్యాన్సర్ రోగులకు ఉచిత చికిత్స అందించడంతోపాటు అత్యాధునిక యంత్రాలతో పాటు నిపుణులైన వైద్యులు కూడా ఉంటారు.


తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ సాహిత్య అకాడమి
సాహిత్యవారం
రేడియమ్ రచనలు
నమ్మలేని నిజాలు
జీవ గణితం
గ్రంథాల ఆవిష్కరణ కార్యక్రమం
సభాధ్యక్షులు
డా.నామోజు బాలాచారి, కార్యదర్శి, తెలంగాణ సాహిత్య అకాడమి
అతిథి&ఆవిష్కర్త (నమ్మలేని నిజాలు)
బైసా దేవదాసు, ఎడిటర్, నేటినిజం
అతిథి&ఆవిష్కర్త (జీవగణితం)
డా.అమ్మంగి వేణుగోపాల్, ప్రముఖ సాహితీవేత్త
ఆత్మీయ అతిథులు
డా.చెన్నకేశవరెడ్డి, ప్రముఖ సాహితీవేత్త
డా.ఏనుగు నరసింహారెడ్డి, ప్రముఖ సాహితీవేత్త
నాగవరం బలరాం, కవి
వేదిక: తెలంగాణ సాహిత్య అకాడమి కార్యాలయం,
రవీంద్రభారతి ప్రాంగణం, హైదరాబాద్-500 004
తేది: 01.03.2025 (శనివారం), సమయం : సా॥ 4.

బీసీల భవిష్యత్ అంధకారమే : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 22:రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు. ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయండి: సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 22: పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. తుక్కుగూడ మున్సిపాలిటీ అధికారులతో శనివారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. అసంపూర్తిగా ఉన్న స్మశాన వాటిక పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తుక్కుగూడ వరకు రోడ్డు విస్తరణ చేయాల్సి ఉందని తెలిపారు. కొంతమేరకు పనులు అయినా.. ఇంకా పూర్తి కావాల్సి ఉందని పేర్కొన్నారు. శ్రీశైలం హైవే రోడ్డుపై ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయిస్తామమని చెప్పారు. దీనికోసం రూ. 3 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. సంయుక్త మార్కెటు పనులను త్వరగా పూర్తి చేయవలసి ఉందన్నారు. స్ట్రీట్ వెండర్స్ కు అవకాశం కల్పించవలసిన అవసరం ఉందన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో భాగంగా తుక్కుగూడ మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలపై సబితా ఇంద్రారెడ్డి ఆరా తీశారు. జరుగుతున్న పనులన్నీ కూడా సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా రాబోయేది వేసవికాలం అని మున్సిపాలిటీలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. కొత్తగా వెలుస్తున్న విల్లాలు, కాలనీలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉందని సూచించారు. రానున్న రోజులలో తుక్కుగూడ మెయిన్ సెంటర్‌గా మారబోతుందని అన్నారు. అందుకు అనుగుణంగానే ట్రాఫిక్ సమస్య రాకుండా రోడ్ల విస్తరణ చేపట్టవలసిన అవసరం ఉందని తెలిపారు. ప్రధాన సమస్యలపై అధికారులు దృష్టి సారించవలసిన అవసరం ఉందన్నారు. చేయవలసిన పనులు, టెండర్ వేయవలసినవి పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి, మేనేజర్ పర్వతాలు, ఆర్ఐ మల్లేష్ మరి ఇతర మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగో రోజుకు చేరిన బ్రహ్మోత్సవాలు.. పోటెత్తుతున్న భక్త జనం

కర్నూలు. ఫిబ్రవరి 22: శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా నాల్గవ రోజైన శనివారం ఉదయం శ్రీ స్వామిఅమ్మ వార్లకు విశేషపూజలు నిర్వహించారు. లోక కల్యాణం కోసం రుద్ర హోమం, చండీ హోమం, జపాలు, పారాయణలు నిర్వహించడం జరిగింది. ఇక ఉదయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం, కాణిపాకం తరపున శనివారం ఉదయం పట్టువస్త్రాలను సమర్పించారు. కాణిపాక దేవస్థానం తరుపున ఆ దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె. పెంచలకిషోర్ ఈ పట్టువస్త్రాలను సమర్పించారు.

ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి ఈ దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, అర్చకులు, వేదవండితులు, శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాణిపాక దేవస్థాన అధికారులు, అర్చకులు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కాణిపాకదేవస్థాన స్థానాచార్యులు ఫణికుమారశర్మ, అర్చకస్వాములు గణేశ్ గురుకుల్, వేదపండితులు అభిరామ, అన్నపూర్ణయ్య, పర్యవేక్షకులు కె. కోదండపాణి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాలలో స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవడం వలన ఎంతో ఆధ్యాత్మికానుభూతి కలిగిందన్నారు. కాణిపాక దేవస్థానం తరుపున శివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు.

ఇక సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున శ్రీ స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఇక నేటి సాయంత్రం మయూరవాహనసేవలో స్వామి అమ్మవార్లు తరించనున్నారు. సాయంకాలం గ్రామోత్సవం నిర్వహించనుండగా ఇందులో పలు సంప్రదాయ జానపద కళారూపాల ప్రదర్శన ఉంటుంది. ఆలయ దక్షిణమాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద, పుష్కరిణి వేదిక వద్ద, శివదీక్షా శిబిరాల వేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణను ప్రత్యేకంగా చేపట్టనున్నారు.

ఐ ఎన్ టి యు సి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా కాస నర్సింహా యాదవ్

మేడ్చల్ ఫిబ్రవరి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్)ఐ ఎన్ టీ యు సి జాతీయ అధ్యక్షులు డా" గొంగళ్ళ సంజీవ రెడ్డి నాయకత్వం లో మరియు అల్ ఇండియా ఐ ఎన్ టి యు సి సీనియర్ సెక్రటరీ రాంబాగ్ .ప్రకాష్ గౌడ్ సమక్షంలో ఐ ఎన్ టి యు సి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమావేశం లో నూతన కమిటీ లోకి కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ ప్రాంతానికి చెందిన కూకట్ పల్లి నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాస నర్సింహా యాదవ్ ని నూతనంగా ఐ ఎన్ టి యు సి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నియమిస్తు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఐ ఎన్ టి యు సి ప్రెసిడెంట్ కూన భారత్ గౌడ్ నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాస నర్సింహా యాదవ్ మాట్లాడుతు రాంబాగ్ ప్రకాష్ గౌడ్ గారికి,కూన భరత్ గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ మరియు కార్మిక విభాగం బలోపేతం చేస్తు జిల్లా లో ఉన్న పరిశ్రామిక రంగం లో పని చేస్తున్న అర్హులైన కార్మికులకు వారి సామాజిక న్యాయం, సమస్యలపై పోరాడతానని అలాగే సంఘటిత, అసంఘటిత కార్మికులు మరియు భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల కోసం ఉన్న ప్రభుత్వ పథకాలు ఇపించడం లో నా వంతు కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కార్మిక నాయకులు కూన రవీందర్ గౌడ్, సప్పిడి భాస్కర్, ఎండీ నయీమ్, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ నిధుల దుర్వినియోగం

-దళితులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-డబుల్ ఇంజిన్ సర్కారుతోనే ఎస్సీ, ఎస్టీలకు సమన్యాయం

- బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ ఫైర్

హైదరాబాద్ ఫిబ్రవరి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ప్రస్తుత కాంగ్రెస్ .గత బి .ఆర్ .ఎస్ ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి పెద్ద పెద్ద హామీలు ఇచ్చి, పాలనలో మాత్రం పూర్తిగా విఫలమయ్యాయని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీలపై జరిగిన అన్యాయాన్ని బహిర్గతం చేస్తూ నేడొక ప్రకటన విడుదల చేశారు.

బీఆర్ఎస్ హయాంలో ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం..ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ రద్దు

2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిగా తగ్గించి, ఉన్న నిధులను దారిమళ్లించారు. 2020-21లో కేటాయించిన రూ.16,534 కోట్లలో కేవలం రూ.11,884 కోట్లు మాత్రమే వినియోగించారు (71.87%). 2023-24లో రూ. 36,750 కోట్లలో కేవలం రూ. 19,648 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు (53.47%). విద్య, ఉపాధికి కేటాయించాల్సిన నిధులు సరైన విధంగా వినియోగించలేదన్నారు.

దళితబంధు మోసం:

తెలంగాణ రాష్ట్రంలో 17 లక్షల దళిత కుటుంబాలకు హామీ ఇచ్చినా, కేవలం 1.73 లక్షల మందిని మాత్రమే ఎంపిక చేశారు. మొత్తం రూ. 83,850 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, కేవలం రూ. 9,894 కోట్లు మాత్రమే మంజూరు చేశారు. తొలుత కొంతమందికి ఇచ్చి ప్రచారం చేసుకుని, తర్వాత పూర్తిగా ఆపేశారు.

చదువు, ఉపాధికి గండిపెట్టిన బీఆర్ఎస్..

2023-24లో ఎస్సీ విద్యార్థులకు రూ. 15,233 కోట్లు కేటాయిస్తే, కేవలం రూ. 10,396 కోట్లు ఖర్చు చేశారు. వేలాది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఇంకా స్కాలర్‌షిప్ కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల నిధులు పూర్తిగా వెచ్చించలేదని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం - దళితులకు తీరని ద్రోహం:

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినా అమలు చేయడం లేదు. దళితబంధును పూర్తిగా నిలిపివేసి, కొత్తగా ఎవరికీ మంజూరు చేయడం లేదు. విద్య, ఉపాధి సంక్షేమ నిధులను గందరగోళంలో పడేశారు.

రైతుబంధు - ఎస్సీ, ఎస్టీ రైతులకు అన్యాయం:

ఎస్సీ, ఎస్టీ రైతులకు 2024-25 బడ్జెట్‌లో కేవలం రూ. 17,056 కోట్లు కేటాయించారు, ఇప్పటివరకు ఖర్చు చేసింది శూన్యం. చిన్న రైతులకు తక్కువ నిధులు, పెద్ద రైతులకు ఎక్కువ మంజూరు చేస్తున్నారు.

ఎస్సీలపై పెరుగుతున్న అణచివేత

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన ఎస్సీ యువతపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గాలపై దాడులు, అక్రమ అరెస్టులు పెరిగాయి.

బిజెపి అధికారంలోకి వస్తేనే ఎస్సీ, ఎస్టీలకు న్యాయం

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పునరుద్ధరణ జరిగి ప్రతి రూపాయి ఖర్చు ఖచ్చితంగా సంక్షేమానికి వినియోగించడం జరుగుతుంది. రాష్ట్రంలోని అన్ని దళిత కుటుంబాలకు సమానంగా ప్రభుత్వ పథకాలు అందుతాయి. విద్య, ఉపాధికి ప్రత్యేక ప్యాకేజీతో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరుగుతుంది. గురుకులాలు, స్కాలర్‌షిప్‌లు, రుణ మాఫీ పథకాలను సమర్థవంతంగా అమలయ్యే అవకాశం ఉంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రత్యేక రాయితీలు, సబ్సిడీలు అందుతాయి.దళితుల సంక్షేమం అనేది నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు కాదు, అది మాకు కట్టుబాటు. నరేంద్ర మోదీ ప్రభుత్వంలోనే దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరుగుతోందని, అదేవిధంగా రానున్న కాలంలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఎస్. కుమార్ గారు అన్నారు.

నడిరోడ్డుపై కన్న తండ్రిని హత్య చేసిన కుమారుడు

హైదరాబాద్ ఫిబ్రవరి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : నగరంలోని ఇసిఐఎల్ వద్ద దారుణ సంఘటన చోటు చేసుకుంది. నడిరోడ్డుపై కన్న తండ్రిని కుమారుడు హత్య చేసిన ఘటన అక్కడి వారిని భయాందోళనకు గురి చేసింది. వివరాల్లోకి వెళితే.. సికింద్రాబాద్ లాలాపేటకు చెందిన ఆరెల్లి మొగిలి(45)కి సాయికుమార్(25) అనే కుమారుడు ఉన్నాడు. వీరిద్దరు కలిసి ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో పని చేస్తున్నారు. అయితే మొగిలి రోజు తాగి ఇంటికి వచ్చి గొడవ చేయడాన్ని సాయికుమార్ భరించలేకపోయాడు. దీంతో శనివారం లాలాపేట నుంచి బస్సులో బయలుదేరిన తండ్రిని సాయికుమార్ బైక్‌పై అనుసరించాడు. ఇసిఐఎల్ బస్ టెర్మినల్ వద్ద మొగిలి బస్సు దిగగానే తనతో తెచ్చుకున్న చాకుతో అతనిపై 10-15 సార్లు పొడిచాడు. ఇది గమనించిన స్థానికులు మొగిలిని వెంటనే శ్రీకర ఆస్పత్రికి తరలించగా.. అతను చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు సిసిటివి కెమెరాల్లో రికార్డు అయ్యాయి. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

యూత్ సైన్స్ ప్రోగ్రామ్ 'యువికా'కు ఈ నెల 24 నుంచి రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్ ఫిబ్రవరి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఇస్రో నిర్వహిస్తున్న యూత్ సైన్స్ ప్రోగ్రామ్ 'యువికా'కు రిజిస్ట్రేషన్లు ఈ నెల 24 నుంచి మొదలుకానున్నాయి. వచ్చే నెల 23 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తామని ఓ ప్రకటనలో సంస్థ తెలిపింది. 8వ తరగతి పూర్తైన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అర్హులు. ఎంపికైన వారికి మే నెలలో 2వారాల పాటు స్పేస్ టెక్నాలజీ, సైన్స్ శిక్షణనిస్తారు.

లంకె బిందెలు ఉన్నాయనుకుని హామీలు ఇచ్చారు

-వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్ ఎద్దేవా

హైదరాబాద్ ఫిబ్రవరి ఫ22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : కాళేశ్వరం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ విస్తరణ పెరిగిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్ తెలిపారు. లంకె బిందెలు ఉన్నాయనుకుని హామీలు ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి మాట్లాడే ముందు ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన నివేదిక చదవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గత 15 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ నాయకులు ఒకే మాట చెబుతున్నారని మండిపడ్డారు. తాము దిగిపోయేటప్పటికి ఐటి ఎగుమతులు రూ. 241 లక్షల కోట్లు ఉంటాయని కెటిఆర్ పేర్కొన్నారు.

ఆ ఇద్దరు ఐపిఎస్ లు రిలీవ్.. పెండింగ్‌లో కరీంనగర్ సిపి

హైదరాబాద్, ఫిబ్రవరి 22:తెలంగాణలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష్ బిస్తా, అభిషేక్ మహంతీలను రిలీవ్ చేయాలని కేంద్రం తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ముగ్గురు అధికారులను వెంటనే ఆంధ్రాకు రిపోర్టు చేయాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది.

ఈ నేపథ్యంలోనే రోడ్డు భద్రత డీజీగా కొనసాగుతున్న అంజనీకుమార్, పోలీస్ ట్రైనింగ్ డిజిగా ఉన్న మరో ఐపీఎస్ అధికారి అభిలాష్ బిస్తాలను తెలంగాణ ప్రభుత్వం నేడు రిలీవ్ చేసింది.. ఈ ఇద్దరు అధికారులు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏపికి రిపోర్ట్ చేయవలసిందిగా ఆదేశించింది.. ఇక ప్రస్తుతం కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న అభిషేక్ మహంతిని రిలీవ్ అంశాన్ని పెండింగ్ లో ఉంచింది.. ప్రస్తుతం ఆ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండగా కోడ్ అమలవుతున్నది.. దీంతో ఆయన రిలీవ్ విషయంలో ఎన్నికల సంఘానికి లేఖ రాసింది.. అక్కడి నుంచి సమాధానం వచ్చిన తర్వాత అభిషేక్ రిలీవ్ పై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది..

ఓయూ పరిధిలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

హైదరాబాద్, ఫిబ్రవరి 22:ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఎంపీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్, బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలతో పాటు బీపీఈడీ వన్ టైం చాన్స్ పరీక్షలను వచ్చే నెల ఆరవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

వివిధ లా కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ లా కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

మూడేళ్ల ఎల్.ఎల్.బి, మూడేళ్ల ఎల్.ఎల్.బి ఆనర్స్, ఐదేళ్ల బి ఏ ఎల్ ఎల్ బి, ఐదేళ్ల బికాం ఎల్.ఎల్.బి, ఐదేళ్ల బి బి ఏ ఎల్ ఎల్ బి తదితర కోర్సుల మూడో సెమిస్టర్, ఎల్.ఎల్.ఎమ్ మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును వచ్చే నెల 11వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 200 అపరాధ రుసుముతో 15వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు.

ఈ పరీక్షలను మార్చ్, ఏప్రిల్ నెలల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్ లిలిలి.నీబఎజీనితిజీ.జీఇ.తిని లో చూసుకోవాలని సూచించారు.

వైసిపి పాలనలో నాశనమైన విద్యావ్యవస్థ

- మండిపడ్డ మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు

అమరావతి ఫిబ్రవరి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని టిడిపి నేత, మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు తెలిపారు. వైసిపి పాలనలో విద్యావ్యవస్థ నాశనమైందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ.. నీతి అయోగ్ రిపోర్ట్ చూస్తే అర్థం అవుతుందని ధ్వజమెత్తారు. పాలకపాటి రఘువర్మ నిజాయితీ గల నేత కాబట్టే.. కూటమి ప్రభుత్వం తరపున మద్దతు ఇచ్చామని అశోక్ గజపతిరాజు స్పష్టం చేశారు.

తాగునీటి సమస్య రాకుండా అన్ని చర్యలు : ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్

నిజామాబాద్, ఫిబ్రవరి 22: ఆర్మూర్ పట్టణంలోని మంచినీటి సరఫరా అయ్యే మంచినీటి కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ రాజు శనివారం పరిశీలించారు. రానున్న వేసవి దృష్ట్యా పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

తాగునీటి పైప్‌లైన్లతో పాటు, నీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం రామ్‌నగర్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు . పాఠశాల పరిసరాలను పరిశీలించారు.విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరమని, కష్టపడి చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు.

మహిళలకు నెలవారీ ఆర్థిక సహాయంపై చర్చించాలి

- ఆప్ నాయకురాలు ఆతిశీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అధికార బిజెపి ఇంతకు ముందు వాగ్దానం చేసినట్లుగా మహిళలకు నెల నెలా రూ. 2500 ఆర్థిక సహాయం అందజేసే విషయమై చర్చించేందుకు ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాతో ఆప్ ఎంఎల్ఎల సమావేశం ఏర్పాటు చేయించాలని ఆప్ నాయకురాలు ఆతిశీ విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఒక ఎన్నికల ర్యాలీలో వాగ్దానం చేసినప్పుడు కొత్త ప్రభుత్వం తొలి మంత్రివర్గ సమావేశంలో మహిళలకు ఆర్థిక సహాయ పథకాన్ని ఎందుకు ఆమోదించలేదని ఆతిశీ శనివారం రేఖా గుప్తాను ఒక లేఖలో ప్రశ్నించారు.ఈ నెల మొదటి వారంలో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌పై బిజెపి విజయం సాధించిన అనంతరం రేఖా గుప్తా, ఆమె మంత్రి మండలి గురువారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం విదితమే. ఆ ఎన్నికల్లో ఆప్ 22 సీట్లు గెలుచుకున్నది.

ఆతిశీ కల్కాజీ నియోజకవర్గం వాటిలో ఒకటి. 70 సీట్లు ఉన్న అసెంబ్లీలో బిజెపి 48 సీట్లు కైవసం చేసుకున్నది. పూర్వపు ఆప్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న ఆతిశీ తమ పార్టీ ఎంఎల్ఎలతో కలసి ఆదివారం (23న) సిఎంతో సమావేశానికి అపాయింట్‌మెంట్ కోరారు.'బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేటట్లయితే తొలి మంత్రివర్గ సమావేశంలో రూ. 2500 మేరకు నెల నెలా చెల్లించే పథకాన్ని ఆమోదిస్తుందని ఢిల్లీ తల్లులకు, సోదరీమణులకు ప్రధాని నరేంద్ర మోడీ జనవరి 31న ద్వారకలో ఒక ఎన్నికల ర్యాలీలో వాగ్దానం చేశారు. బిజెపి ప్రభుత్వ తొలి మంత్రివర్గ సమావేశం గురువారం (20న) జరిగింది. కానీ ఆ పథకాన్ని ఆమోదించలేదు' అని ఆతిశీ తెలిపారు. 'మోడీ గ్యారంటీ'ని విశ్వసించిన ఢిల్లీ తల్లులు 'మోసపోయామని' భావిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. కాగా, పార్టీ వాగ్దానం చేసినట్లుగా ఆ పథకాన్ని మార్చి నుంచి అమలు పరచనున్నట్లు సిఎం రేఖా గుప్తా సహా బిజెపి నేతలు స్పష్టం చేశారు.

సైబర్ సెక్యూరిటీ సైబర్ ఫ్రాడ్స్ ఆన్లైన్ మోసాలపై రెడ్ క్రాస్ సొసైటీ అవగాహన కార్యక్రమాలు

హదరాబాద్ ఫిబ్రవరి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); సైబర్ నేరాలకి గురి కాని వారు లేరు అంటే అతిశయోక్తి కాదు గత కొంతకాలంగా ఎన్నో వేల కోట్ల రూపాయలు ఈ సైబర్ నేరగాళ్ల దాడిలో కోల్పోతున్నారు దీని యొక్క అవశ్యకతను గుర్తించి మరియు సైబర్ సెక్యూరిటీ సైబర్ ఫ్రాడ్స్ ఆన్లైన్ మోసాలు జరుగుతున్న ఈ అత్యవసర తరుణంలో మొన్న జరిగినటువంటి షీల్డ్ 2025 ప్రోగ్రాం సెమినార్ కి తెలంగాణ సీఎం శ్రీ రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి హాజరైనారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జిల్లా శాఖ మరియు కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ సైబర్ నేరాలను అరికట్టడానికి అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడానికి పూనుకొని మీ సైబర్ నేరాల పైన విశ్లేషణ చేసి ఒక పుస్తకాన్ని రూపొందించి అనుభవజ్ఞులైన ట్రైనర్స్ తో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టడానికి రెడ్ క్రాస్ సొసైటీ ముందుకు వచ్చనది. ఈ మేరకు ట్రాఫిక్ జాయింట్ డిసిపి రాందాస్ నాయక్ ను ఆఫ్ ఇండియా హైదరాబాద్ శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి , ప్రముఖ కవి రచయిత వ్యక్తిత్వ వికాస ట్రైనర్ అందె శ్రీధర్ రెడ్డి గారు, అఅఎ ాతీణజీనితిళితినిణ ాపఇతీవబిజీతీఎ సత్యనారాయణ రెడ్డి , సీసీఐ సెక్రెటరీ నరసింహారెడ్డి , సీసీఐ మెంబర్ అయూబ్ ఖాన్ , సీసీఐ మెంబర్స్ ప్రవీణ కలిసి వారికి విజ్ఞాపన పత్రము అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ జాయింట్ డిసిపి రాందాస్ నాయక్ తన వంతు సహకారం పూర్తి సహకారం అందిస్తానని అదేవిధంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ శాఖ చేస్తున్నటువంటి సహాయ కార్యక్రమాలని అభినందించారు.

బడ్జెట్ సమావేశాలకు హాజరు కానున్న జగన్

అమరావతి, ఫిబ్రవరి 22: మాజీ సీఎం వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎల్లుండి నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని నిర్ణయించుకున్నారు .

అయితే గత ఎలక్షన్ లో ఓడిన తర్వాత నుండి. ఇప్పటివరకు జరిగిన అసెంబ్లీ సమావేశాలకు వైఎస్ జగన్ హాజరు కాలేదు అనేది మన అందరికి తెలిసిందే. ఎన్నికల్లో 11 సీట్లు మాత్రమే గెలవడంతో.. వైసీపీకి ప్రతిపక్ష హోదా అనేది లేకుండా పోయింది. అయినా మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని జగన్ డిమాండ్ చేసారు. కానీ అది జరగలేదు. అందువల్ల అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటూ వచ్చారు.

కానీ తాజాగా వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని అధిష్ఠానం ఆదేశాలు ఇచ్చింది. ఈ నెల 24న ఉదయం 9.30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాలులో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ సమావేశం కానున్నారు.. అనంతరం వారితో కలిసి శాసన సభ కు వెళ్లనున్నారు.

రోడ్డుపై కుప్పలుగా పేరుకుపోయిన చెత్త.. పట్టించుకోని సిబ్బంది

హైదరాబాద్, ఫిబ్రవరి 22:మోతీనగర్ పరిధిలోని బబ్బుగూడ-అవంతినగర్‌కు వెళ్లే ప్రధాన మార్గం డంపింగ్‌యార్డును తలపిస్తోంది. స్థానికులు రోడ్డుపైనే చెత్తను పారవేయడంతో కుప్పలుతెప్పలుగా పేరుకుపోతుంది. అయినప్పటికీ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

స్వచ్ఛ ఆటోలు రోజు విడిచి రోజు రావడం వల్లే చెత్తను ఇలా రోడ్లపై పారవేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తరలించాల్సిన శానిటేషన్ విభాగం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇలా చెత్త రోడ్లపై వేయడం వల్ల దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు, ఈగల సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు పారిశుధ్యంపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడంతోపాటు, నిత్యం స్వచ్ఛ ఆటోలు ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా, అస్థిత్వం అవార్డుల ప్రదానం

హైదరాబాద్ ఫిబ్రవరి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్)(:: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా, అస్థిత్వం సామాజిక సేవా సంస్థ 9వ రాష్ట్ర స్థాయి అవార్డులను రవీంద్ర భారతిలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రదానం చేసింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ డీన్ డాక్టర్ రాణి రంజిత మాధురి ముఖ్య అతిథిగా, సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ పి. జ్యోతి రాజా, కె. రమా దేవి గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సమాజంలోని వివిధ రంగాలలో పనిచేస్తున్న వ్యక్తులను అభినందించి సత్కరించారు

అస్థిత్వం రాష్ట్ర అవార్డులు 2025 :అవార్డు గ్రహీతలు :

ఉత్తమ గీత రచయిత- లెక్కల మల్లా రెడ్డి ("నా పల్లె చిన్న పోయింది" వీడియో గీతం, సమర్పణ : ఈతరం భారతం క్రియేషన్స్, నిర్మాణ దర్శకత్వం : భోగా నాగభూషణం),2. ఉత్తమ సంగీత దర్శకులు- నామ్‌దేవ్ గజ్జే,3. ఉత్తమ గాయకులు - దేవత సుధాకర్ ("నా పల్లె చిన్న పోయింది" వీడియో గీతం, సమర్పణ : ఈతరం భారతం క్రియేషన్స్, నిర్మాణ దర్శకత్వం: భోగా నాగభూషణం),4. ఉత్తమ జర్నలిస్ట్- వేలూరి వెంకటేశన్,5. ఉత్తమ ఎన్జీఓ- సయోధ్య శ్రీమతి వేములపాటి మృదుల,6. ఉత్తమ ఎన్జీవో-క్రామిక్ విజ్ఞాన కేంద్రం డాక్టర్. కె. శివ బాబు, డాక్టర్. ఎ విజయలక్ష్మి,7. ఉత్తమ సామాజిక కార్యకర్త- డా.దుబాసి ప్రతిభ,8. ఉత్తమ సామాజిక కార్యకర్త- జాదవ్ సందీప్ నాయక్,9. డాక్టర్ దివిటి అంజనీ దేవి(తెలుగు సాహిత్య పరిశోధన),10. సురేష్ గుప్తా (పర్యావరణవేత్త),11. హెచ్ సి ఎస్ రంగయ్య (పర్యావరణవేత్త),12. పి. సుధీర్ కుమార్(పర్యావరణవేత్త)

విద్యారంగం:13 వి. రాజేశ్వర శర్మ,14. శ్రీమతి గుమ్మడి ఈశ్వరి,15. ఉత్తమ వార్తా ఛానెల్ - ఎ5 ప్రజ్వలా దేవి సెట్టి

షార్ట్ ఫిల్మ్ కేటగిరీ :16. 'నీ కోసమే' దర్శకులు- ఉజ్జేజ్ సహరం

ఫుల్ లెంగ్త్ మూవీ కేటగిరీ :17. 'శరపంజరం' దర్శకులు- నవీన్ కుమార్ గట్టు,18. 'జోరుగ హుషారుగా' దర్శకులు- పూజారి అను ప్రసాద్.లకు అవార్డులను అందజేశారు.

ఎంతో నందడిగా జరిగిన అస్థిత్వం రాష్ట్రస్థాయి పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథి డాక్టర్ కె రాణి రజిత మాధురి మాట్లాడుతూ వివిధ రంగాల్లో అంకితభావంతో పనిచేస్తున్న వారిని గుర్తించి సత్కరించి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అస్థిత్వం వ్యవస్థాపకులు చింతలూరి మంజుల గౌర్ మాట్లాడుతూ తాము ప్రతి ఏటా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో కృషిచేసి ఇతరులకు ఆదర్శంగా నిలచిన వ్యక్తులను గుర్తించి రాష్ట్రస్థాయిలో పురస్కారాలను అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అస్థిత్వం కార్య నిర్వాహక వర్గం సభ్యులు కృష్ణవేణి, సనీమా, శ్ర ఉష, అంజుమ్, భవాని, మనీష్, కృష్ణ, కళ్యాణ్ లు పాల్గొన్నారు.

రూ.26 లక్షల విలువైన చోరీ కేసు.. నిందితుల అరెస్ట్

ఖమ్మం, ఫిబ్రవరి 22:పాల్వంచ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం రోడ్డులో డీఎంఆర్ ఎంటర్‌ప్రైజెస్‌లో (హోల్ సేల్ షాప్‌లో) జరిగిన రూ.26 లక్షల ఖరీదు చేసే సిగరెట్ బండిల్స్ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అశోక్, మనీష్, గణపతి అనే ముగ్గురు నిందితులను పాల్వంచ పోలీసులు ఇవాళ అరెస్ట్ చేశారు.

చోరీ కేసుకు సంబంధించి పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. పాల్వంచలోని డీఎంఆర్ ఎంటర్‌ప్రైజెస్‌లో 2025 జనవరి 3వ తేదీన రూ. 26 లక్షల ఖరీదు చేసే సిగరెట్ బండిల్స్ చోరీకి గురయ్యాయి. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకున్న పాల్వంచ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ప్రధాన నిందితుడు అశోక్ అనే వ్యక్తి గతంలో పాల్వంచలోని ఒక కిరాణా షాప్ లో పనిచేశాడు. ఈ ప్రాంతం గురించి అంతా తెలిసిన అతను ఈజీగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రాజస్థాన్ రాష్ట్రంలోని మరో ముగ్గురు స్నేహితులతో కలిసి ఈ చోరీకి ప్లాన్ వేశాడు.

జనవరి 3వ తేదీన పాల్వంచకు ఒక వాహనంలో వచ్చి డీఎంఆర్ ఎంటర్‌ప్రైజెస్ షాపు షట్టర్‌ను పగలగొట్టి అందులో ఉన్న సిగరెట్ బండిల్స్‌ను చోరీ చేశారు.

అనంతరం వాటిని హైదరాబాద్‌లోని బోయినపల్లిలో ఉండే రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన గణపతి అనే వ్యాపారికి అమ్మారు. పాల్వంచ పోలీసులు దర్యాప్తు చేపట్టి రాజస్థాన్ కు చెందిన నిందితులు అశోక్, మనీష్ అలాగే హైదరాబాద్ కు చెందిన వ్యాపారి గణపతిని పట్టుకున్నారు.. చోరీకి పాల్పడిన నిందితులు సిగరెట్ బండిల్స్ అమ్మగా వచ్చిన రూ.5 లక్షలతోపాటు రెండు ఐఫోన్లు మరో సాధారణ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.

చోరీ చేసిన సిగరెట్ బండిల్స్ అన్నింటిని నిందితులు అమ్మి వేయడం జరిగింది. అందులో ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న నగదు, సెల్ ఫోన్ లతో పాటు మిగిలిన సొమ్ములను కూడా రికవరీ చేస్తామని డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో సునీల్, గణేష్ అనే నిందితులు పరారీలో ఉన్నట్లు వారిని కూడా త్వరలో పట్టుకొని అరెస్టు చేస్తామని డీఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. విలేకరుల సమావేశంలో పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై రాఘవయ్యలు పాల్గొన్నారు.

మోడీ పేషీలో రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్‌కు కీలక పోస్ట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదించింది. శక్తికాంత దాస్ భాద్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన నియమాకం అమల్లోకి వస్తుంది. ప్రధానమంత్రి టర్మ్ వరకు కానీ తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పీకే మిశ్రా 2019 సెప్టెంబర్ 11 నుంచి ప్రధానమంత్రికి పర్సనల్ సెక్రటరీగా ఉన్నారు..

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తి నియంత్రణకు కృషి చేయండి

-రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యకు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ వినతి పత్రం

హైదరాబాద్ ఫిబ్రవరి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వైక్రాన్స్ తో సంబంధం లేకుండా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా బ్యాన్ అయ్యేలా రాజ్యసభలో ప్రస్తావించాలని కోరుతూ శనివారం హైదరాబాద్ విద్యానగర్లో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యను "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ " వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య, కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ గిద్దా శ్రీనివాస నాయుడులు కలిసి వినతి పత్రం సమర్పించారు. పర్యావరణ సమతుల్యత రోజురోజుకు దిగజారిపోతోంది. తన, తనవారి జీవిత మనుగడకోసం పర్యావరణ పరిరక్షణను బలోపేతం చేసుకోవాల్సిన వ్యక్తులు నిరంతరం ప్రకృతి నాశనాన్ని కొనసాగిస్తున్నారు. దీనితో నిరంతరం ఎదురవుతున్న అనేక అనర్థాలను మనం చూస్తూనే ఉన్నాము. గడచిన కొన్ని దశాబ్దాలుగా జరిగిన ప్రకృతి హననం ప్రకృతిని ఆరాధించే, సంస్కృతిని ప్రాణంగా భావించే మన దేశ ఔన్నత్యాన్ని తలదించుకునేలా చేస్తోంది. మన పురాణాలు, ఇతిహాసాలు, గ్రంథాలు సైతం మన ప్రకృతి ఆరాధనీయతను తెలియజెస్తుంటాయని మనవి చేస్తున్నాము. ప్రకృతి పరిరక్షణ మన దేశ ఆత్మ. అలాంటి దేశంలో కాలుష్యం భారీ స్థాయిలో పేరుకుపోతోంది. నియంత్రణ కొరవడి దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో విలవిల్లాడుతోంది. అలాంటి ఢిల్లీ గాయానికి చికిత్స చేసుకోవడం మానుకొని మరికొన్ని నగరాలను, పట్టణాలతో పాటు మొత్తం దేశాన్నే కాలుష్య మహమ్మారికి తాకట్టు పెట్టే పరిస్థితి సృష్టిస్తున్నాము. ఈ కాలుష్యాలకు తొలివరుసలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిలుస్తోందని మేధావులతోపాటు మా సంస్థ భావిస్తోంది. ఇప్పటికే ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు రాసులు, దిబ్బలుగా గ్రామాలను, నగరాలను మింగేస్తున్నాయి. పోగుపడ్డ ఈ ప్లాస్టిక్ నుంచి ప్రత్యక్షంగా పరోక్షంగా అనేక అనర్థాలు తలెత్తుతున్నాయి. ఆహార అన్వేషణలో పశువులు, జంతువులు, పక్షులు తిని మృత్యువాత పడుతున్నాయి. భూమిలో కరగని, కలవని ప్లాస్టిక్ నైజంతో భూగర్భం సహజత్వాన్ని కోల్పోవడం, భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. ప్రతి నిత్యం ప్లాస్టిక్ మైక్రో కణాలు 2లక్షల మేర మానవ శరీరం లోకి చొరబడుతున్నాయానే పరిశోధనలు భావి తరాలను ఆందోళనకు గురించేస్తున్నాయి. 2028లో అంతర్జాతీయ పర్యావరణ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్నదాని గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారు వెల్లడించిన నేపథ్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు, వాడకాన్ని తక్షణమే ఆపాల్సిన అవసరముంది. నిన్న మొన్నటివరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ మార్గాలు లేని పరిస్థితుల్లో కేంద్ర రక్షణ సంస్థ అయిన "డీ ఆర్ డీ ఓ " బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ ఫార్ములా కనిపెట్టిన విషయం మీకు గుర్తు చేస్తున్నాము. బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ ఉత్పత్తులతో మన దేశ రైతుకు మేలు జరుగుతుంది. ఏటా 55లక్షల టన్నుల పెట్రో ప్లాస్టిక్ వ్యర్థాలు పోగుపడుతున్నా దానిలో అతి కొద్ది శాతం మాత్రమే పునరుత్పత్తి కోసం సేకరిస్తున్నారు.

కేవలం 3, 4 నెలల్లో భూమిలో కలిసిపోయే స్వభావమున్న బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ అందుబాటులోకి తెచ్చేందుకు, వాడేందుకు గాను ప్రస్తుతమున్న పెట్రో ఆధారిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను ఎలాంటి మైక్రాన్ ల కొలమానం లేకుండా దేశంలో నిషేధం విధించేలా కృషి చేయాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాము. నిజానికి అది కేంద్ర ప్రభుత్వ తొలి బాధ్యత కూడా. ఎందుకంటే "ఇనీజూ -33" సదస్సు విజయవంతం కావాలంటే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఆనవాలు కనిపించకూడదు. ఇప్పటికే మనదేశం కాలుష్య దేశాల్లో 3వ స్థానంతో ఉంటూ సభ్య ప్రపంచం ముందు చిన్నబోయేలా చేసింది. అనీజూ సదస్సు విజయానికి శ్రీకారంలా. .. కేంద్రం తన బాధ్యత ఎరిగేలా పెద్దల సభలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదానికి గొంతు విప్పాలని కోరుతున్నాము. "పోగాకు చుట్ట కాలుస్తూ"... గుప్పులుగా పొగ వస్తుందని కేకలు వేస్తున్న చందంగా కేంద్రం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లాంటి నిర్వాకాలు పట్టించుకోకుండా చేస్తున్న స్వచ్ఛభారత్ నినాదం జనంలో ఎగతాలిగా మారే ప్రమాదముంది. ఇవాళ అతి చిన్న వయసులో అనేక మంది చిన్నారులు అనేక రుగ్మతలతో బతుకీడుస్తున్నారు. వాటి కారకాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు కూడా ఒకటన్న విషయం ప్రభుత్వాలకు తెలియంది కాదు. ఈ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పూర్తిగా మన డబ్బు ఆవిరి కావడం తప్ప మరో ఉపయోగం ఉండదు. అదే బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ ఉత్పత్తులతో మన దేశ రైతుకు, రైతు కూలీకి మేలు జరుగుతుంది. ప్రజల్లో అవగాహన రావాలి అని ప్రభుత్వాలు, ప్రభుత్వాలే ఉత్పత్తులు కట్టడి చెయ్యొచ్చుకదా అని పరస్పర నిందారోపణలకు తావులేకుండా కేంద్ర ప్రభుత్వం ఒక బలమైన నిర్ణయం తీసుకొనేందుకు మీ ఉద్యమ భావజాలానికి విజ్ఞప్తి చేస్తున్నాము. సామాజిక పరిపుష్టి కోసం దశాబ్దాలుగా ఒక బలమైన సామాజిక ఉద్యమం నడిపిన మీలాంటి గొప్ప వ్యక్తుల, నేతలతోనే ఈ సింగిల్ యూజ్ నిషేధం కల నెరవేరుతుందని ఆశిస్తున్నాము. ....అని వినతిపత్రంలో కౌన్సిల్ నాయకులు వివరించారు

భారత్ టెక్ ట్రయంఫ్ ప్రోగ్రామ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:భారతదేశం యొక్క గేమింగ్ పరిశ్రమ ముఖ్యంగా డిజిటల్ మరియు ఆన్‌లైన్ గేమింగ్‌లో విశేషమైన వృద్ధిని సాధించింది, ఇది దేశంలోని మీడియా మరియు ఎంటర్‌టైన్‌మెంట్ ల్యాండ్‌స్కేప్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఒకటిగా మారింది. ఈ వృద్ధికి మద్దతుగా భారత్ టెక్ ట్రయంఫ్ ప్రోగ్రామ్ క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ సీజన్ 1లో భాగంగా ప్రారంభించబడింది. సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో ఇంటరాక్టివ్ ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఎఇఎఅ) ద్వారా నిర్వహించబడిన ఈ కార్యక్రమం అంతర్జాతీయ వేదికపై భారతదేశ గేమింగ్ ప్రతిభను గుర్తించి, ప్రదర్శించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ చొరవ ప్రపంచ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)లో ముగుస్తుంది మరియు 2025లో జరిగే గేమ్ డెవలపర్ కాన్ఫరెన్స్ లో ఇండియా పెవిలియన్‌లో భారతీయ ఆవిష్కర్తలు ప్రకాశించేలా ప్రపంచ వేదికను అందిస్తుంది.

వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్) దాని మొదటి ఎడిషన్‌లో ఒక ప్రత్యేకమైన హబ్ మరియు స్పోక్ ప్లాట్‌ఫారమ్ మొత్తం మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ (ఓఇఇ) సెక్టార్‌ని ఏకీకృతం చేయడానికి సిద్ధంగా ఉంది. గ్లోబల్ ఓఇఇ పరిశ్రమ దృష్టిని భారతదేశానికి తీసుకురావడం మరియు దాని ప్రతిభతో పాటు భారతీయ ఓఇఇ సెక్టార్‌తో అనుసంధానం చేయడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ ఈవెంట్ ప్రీమియర్ గ్లోబల్ ఈవెంట్.

ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ ఉ జియో వరల్డ్ గార్డెన్స్‌లో మే 1-4, 2025 వరకు సమ్మిట్ జరుగుతుంది. బ్రాడ్‌కాస్టింగ్ ఉ ఇన్ఫోటైన్‌మెంట్, ంఎఉఅ-చీఖీ, డిజిటల్ మీడియా ఉ ఇన్నోవేషన్ మరియు ఫిల్మ్-వేవ్స్ అనే నాలుగు కీలక స్తంభాలపై దృష్టి సారించి, భారతదేశ వినోద పరిశ్రమ భవిష్యత్తును ప్రదర్శించడానికి నాయకులు, సృష్టికర్తలు మరియు సాంకేతిక నిపుణులను ఒకచోట చేర్చుతాయి.

యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ మరియు ఆగ్మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ మరియు మెటావర్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలు) ముఖ్యంగా భారత్ టెక్ ట్రయంఫ్ ప్రోగ్రామ్ యొక్క లక్ష్యాలకు అనుగుణంగా ఉంటాయి. ఎఖీ మరియు మెటావర్స్.భారత్ టెక్ ట్రయంఫ్ ప్రోగ్రామ్ డెవలపర్లు, స్టూడియోలు, స్టార్టప్‌లు మరియు టెక్ కంపెనీలతో సహా ఇంటరాక్టివ్ ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమ నుండి విభిన్న శ్రేణి పాల్గొనేవారిని స్వాగతించింది. గేమింగ్ ఎకోసిస్టమ్‌కు కీలకమైన గేమింగ్ డెవలప్‌మెంట్, ఎస్పోర్ట్స్ మరియు బిజినెస్ సొల్యూషన్స్‌లో పాల్గొన్న వ్యక్తులు మరియు సంస్థలకు ఈ చొరవ తెరవబడుతుంది. ప్రోటోటైప్‌ని కలిగి ఉన్నంత వరకు ప్రోగ్రామ్ అభివృద్ధి యొక్క వివిధ దశల నుండి ఎంటిటీలను ఆహ్వానిస్తుంది.

టెక్ ట్రయంఫ్ సీజన్ 3 భారతదేశం యొక్క గేమింగ్ ఎకోసిస్టమ్‌ను మెరుగుపరిచేందుకు సిద్ధంగా ఉంది, ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన 'మేడ్ ఇన్ ఇండియా' టెక్ పరిశ్రమను సృష్టించడానికి దేశం యొక్క సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఇప్పటికే 1,078 రిజిస్ట్రేషన్‌లతో, 12 అంతర్జాతీయ పాల్గొనేవారితో సహా కార్యక్రమం ఊపందుకుంది.

లిఫ్ట్‌లో ఇరుక్కున్న బాలుడు మృతి.. శోకసంద్రంలో తల్లిదండ్రులు

హైదరాబాద్, ఫిబ్రవరి 22: లిఫ్ట్‌లో ఇరుక్కున్న బాలుడు నిలోఫర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. దీంతో బాలుడు అర్జున్ తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

నాంపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం మానబ్ ట్యాంక్ శాంతినగర్‌లోని మఫర్ కంఫర్టెక్ అపార్టుమెంట్‌లోని లిఫ్ట్‌కు, గోడకు మధ్యలో అర్జున్ అనే బాలుడు ప్రమాదవశాత్తు ఇరుక్కున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని డిఆర్ఎఫ్ బృందాలతో కలిసి బాలుడిని బయటకు తీశారు. తీవ్ర గాయాలతో బాధపడుతున్న ఆ బాలుడిని చికిత్స నిమిత్తం నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతున్న బాలుడి పరిస్థితి విషమించడంతో శనివారం ఉదయం తుదిశ్వాస విడిచాడు. అనంతరం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఏడుపాయల ఏఈవోగా అవినీతి అధికారి.. చర్చనీయంగా సర్కార్ నిర్ణయం

సంగారెడ్డి, ఫిబ్రవరి 22:ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఏడుపాయల క్షేత్రానికి ఏఈవోగా అంజయ్యను నియమించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఏడుపాయల క్షేత్రానికి నాణ్యమైన సేవలు అందిస్తాడంటూ అవినీతి మరకలు ఉన్న అధికారిని నియమించడం ఏంటని విమర్శలకు దారితీస్తోంది.

తెలంగాణలోని ఏడుపాయల వనదుర్గభవానీ మాత ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. ఈ ఆలయానికి ఏఈవోగా అంజయ్యను నియమిస్తూ ఈ నెల 19వ తేదీన ఉత్తర్వులు జారీ అయ్యాయి. అంజయ్య రెండు సంవత్సరాల పాటు ఆలయ ఏఈవో పదవిలో కొనసాగుతారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రతి నెల 25వేల వేతనం అందుతుందని చెప్పారు. ఈ ఉత్తర్వుల మేరకు శనివారం నాడు అంజయ్య విధుల్లో కూడా చేరారు. అయితే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని ఏడుపాయల ఏఈవోగా నియమించడం తీవ్ర వివాదాస్పదంగా మారింది.

అంజయ్యపై గతంలో పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా (ఏఈవోగా) పని చేసిన అంజయ్య.. ఈ సంవత్సరం జనవరి 31వ తేదీన వదవి విరమణ పొందారు. అంతకుముందు ఆయన కొమురవెల్లి మల్లన్న ఆలయంలో సూపరింటెండెంట్‌గా పని చేశారు. మల్లన్న ఆలయ సూపరింటెండెంట్‌గా పనిచేసే సమయంలో పదోన్నతి కోసం అంజయ్య నకిలీ డిగ్రీ సర్టిఫికెట్‌ను సమర్పించారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే ధర్మశాల నిర్మాణం కోసం సేకరించిన నిధులను సైతం దుర్వినియోగం చేశారనే ప్రచారం జరిగింది. దీనిపై 2017లోనే అంజయ్యపై కేసు నమోదైంది. ఈ కేసు ఇంకా విచారణలో ఉంది. ఇలాంటి వ్యక్తిని ఏడుపాయల ఆలయ ఏఈవోగా నియమించాలని సంబంధిత అధికారులపై ఆలయ ఈవో ఒత్తిడి తీసుకొచ్చినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.

నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పోటీలు విజయవంతం

- చెడువ్యసనాలను వీడిక్రీడలకు సమయం కేటాయించాలి: టి.సునీల్ రెడ్డి

ఖమ్మం, ఫిబ్రవరి 22: (నేటినిజం ప్రతినిధి) :ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో శనివారం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా స్థాయి పోటీలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన, క్రీడల అధికారి టి.సునీల్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ...యువత ఆటల పట్ల ఆసక్తి చూపాలని సోషల్ మీడియా మొబైల్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని చెడు వ్యసనాల కు బానిసలుగా మారి యువత నిర్వీర్యం అవుతుందని మైదానం లో ఆటలు ఆడటం వలన శారీరక, మానసిక ఉల్లాసం ఉంటుందని తద్వారా సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. నెహ్రూ యువ కేంద్ర అకౌంట్ ఆఫీసర్ కమరతవు భాను చందర్ మాట్లాడుతూ...ఖమ్మం జిల్లాలోని 4బ్లాక్ లలో విజేతలుగా నిలిచిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని వారి మధ్య పోటీలు జరుగుతాయని తెలియచేశారు. బహుమతి ప్రదానోత్సవం సందర్భంగా యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కోడిరెక్క ఉమా శంకర్ మాట్లాడుతూ...యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆటలను ప్రోత్సహిస్తున్న నెహ్రూ యువ కేంద్ర వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. యూత్ క్లబ్ లను మరింత ప్రోత్సహించాలని ప్రతీ గ్రామంలో యూత్ క్లబ్ ల ఆధ్వర్యంలో మరింత సేవలు కొనసాగించాలని స్వచ్ఛందంగా యువత ముందుకొచ్చి యూత్ క్లబ్ లను స్థాపించాలని కోరారు. ఈ సందర్భంగా బహుమతులు గెలుచుకున్న యూత్ క్లబ్ లకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ అక్బర్ అలీ, పిడీ యూనిస్, యువజన సంఘాల సమితి అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్, సభ్యులు లింగనబొయిన సతీష్, పువ్వాడ నగర్ జాగృత్ యూత్ అధ్యక్షులు షారూక్, నెమలికొండ వంశీ, ఉష తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

- రాష్ట్ర,జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో నిరంతర పర్యవేక్షణ

- లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

ఖమ్మం, ఫిబ్రవరి 22: (నేటినిజం ప్రతినిధి) :ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. కామేపల్లి మండలం లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా పెట్టి పూర్తిస్థాయిలో నిర్మూలించాలని సూచించారు. జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం, అలాంటి ఉల్లంఘన, అక్రమాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు.

రాజీనామా చేస్తున్నట్లుగా మీడియాకు లీక్ ..కోనేరు అనూహ్యంగా యూటర్న్

- సిఎం రేవంత్ రెడ్డితో భేటీ ఐన కోనేరు కోనప్ప



హైదరాబాద్ ఫిబ్రవరి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సిర్పూర్ కాగజ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శనివారం సిఎం రేవంత్ రెడ్డిని కలిశారు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తో కలిసి కోనేరు కోనప్ప సిఎంతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. తాను ఎమ్మెల్యేగాగా ఉన్నప్పుడు మంజూరు చేసిన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని, నియోజకవర్గ పార్టీ బాధ్యతలను తనకు అప్పగించాలని సిఎంకు ఆయన విజ్ఞప్తి చేసినట్టుగా తెలిసింది. నియోజకవర్గంలో తన మాట నెగ్గడం లేదని, గతంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పక్కన పెట్టేశారని కోనప్ప సిఎంకు ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం. ఈ సందర్భంగా పార్టీ మార్పు విషయమై కోనప్ప స్పందిస్తూ తాను కాంగ్రెస్‌కు రాజీనామా చేసినట్లుగా బిఆర్ఎస్ లో చేరబోతున్నట్లుగా జరిగిన ప్రచారాన్ని ఆయన ఖండించారు.

చివరివరకు కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కోనప్ప ప్రకటించారు. శుక్రవారం తాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా మీడియాకు లీక్ ఇచ్చిన కోనప్ప అనూహ్యంగా యూటర్న్ తీసుకుని మళ్లీ సిఎం రేవంత్ రెడ్డిని కలవడం రాజకీయవర్గాలను విస్మయ పరిచింది.

సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన అనంతరం కోనప్ప తన మనసు మార్చుకుని కాంగ్రెస్‌లో కొనసాగేందుకు నిర్ణయించుకున్నట్లుగా సమాచారం.

అంగన్వాడీ కేంద్రాల్లో మొత్తం 14,236 పోస్టులను భర్తీ

- మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పచ్చ జెండా

హైదరాబాద్ ఫిబ్రవరి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతరకు ముహూర్తం ఖరారైంది. అంగన్వాడీ కేంద్రాల్లో మొత్తం 14,236 పోస్టుల ను భర్తీ చేసేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పచ్చ జెండా ఊపారు. మంత్రి సీతక్క శనివారం నాడు ఇందుకు సంబంధించిన ఫైల్‌పై సంతకం చేశారు. 6,399 అంగన్వాడీ టీచర్లు, 7,837 హెల్పర్ల పోస్టుల భర్తీకి మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున, కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ చేస్తామని మంత్రి వివరించారు. ఖాళీల వివరాలతో కూడిన నోటిఫికేషన్లను ఆయా జిల్లాల కలెక్టర్లు జారీ చేస్తారని తెలిపారు. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం తొలిసారి అని పేర్కొన్నారు.

వోటర్ల సంఖ్య పెంపునకు 'ముడుపుల'పై దర్యాప్తు జరగాలి: బిజెపి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: భారత్‌లో వోటర్ల సంఖ్య పెంపుదలకు యుఎస్ 21 మిలియన్ డాలర్లు సమకూర్చిందన్న ఆరోపణపైన, 'ముడుపుల'పైన దర్యాప్తు నిర్వహించాలని బిజెపి కోరింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పూర్వపు అధ్యక్షుడు జో బైడెన్ నుంచి అధికార బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆ ఆర్థిక సహాయం అంశాన్ని లేవదీసిన నేపథ్యంలో దర్యాప్తు కోసం బిజెపి విజ్ఞప్తి చేసింది. భారత్‌లో 'డీప్‌స్టేట్ ఆస్తుల' కొనసాగింపు కోసం ఆ డబ్బు వినియోగించారని బిజెపి ఆరోపించింది. భారత్‌లో వోటర్ల సంఖ్య మెరుగుదల నిమిత్తం యుఎస్ ప్రభుత్వం 21 మిలియన్ డాలర్ల సహాయాన్ని కేటాయించడాన్ని అధ్యక్షుడు ట్రంప్ గురువారం ప్రశ్నించారు. దానిని ఆయన 'ముడుపులు'గా అభివర్ణించారు. బంగ్లాదేశ్‌లో రాజకీయ రంగం పటిష్ఠతకు దాదాపు 21 మిలియన్ డాలర్లు, నేపాల్‌లో జీవ వైవిధ్యం కోసం 19 మిలియన్ డాలర్లు కేటాయించడం గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. 'భారత్‌లో వోటర్ల సంఖ్య మెరుగుదల కోసం 21 మిలియన్ డాలర్లు. భారత్‌లో వోటర్ల సంఖ్య గురించి మనం ఎందుకు పట్టించుకుంటున్నాం? మనకు తగినన్ని సమస్యలు ఉన్నాయి. మన దేశంలో వోటర్ల సంఖ్య మెరుగుదలను కోరుకుంటున్నాం. మనం కోరుకోవడం లేదా? ఆ డబ్బు అంతా భారత్‌కు వెళుతోందని మీరు ఊహించగలరా? వారు దానిని పొందిన తరువాత ఏమి ఆలోచిస్తుంటారని నా అనుమానం' అని అధ్యక్షుడు ట్రంప్ రిపబ్లికన్ గవర్నర్ల సంఘం సమావేశంలో చెప్పారు.

ఉమ్మడి మెదక్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం

- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

మెదక్ ఫిబ్రవరి 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఉమ్మడి మెదక్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమనీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ అన్నారు. శనివారం ఉమ్మడి మెదక్ జిల్లా, ఉమ్మడి మెదక్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కొరకై విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు.

వివిధ గ్రామాల్లో మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, ప్రముఖ నాయకులు, యువ నేతలు, పట్టబద్రులు, టీచర్లు కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని పట్టభద్రుల మరియు టీచర్ల సంక్షేమం కోసం ఉపయోగించుట కొనకై కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గుల్షన్ క్లబ్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇందిరా గాంధీ గెలుపుకు నాంది పలికిన పలు గ్రామాల్లో పర్యటన చేస్తూ ఉంటే పట్టభద్రుల యొక్క స్వాగతం, నాయకుల యొక్క స్వాగతం, ఉమ్మడి మెదక్ , నిజాంబాద్,అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గారి ఘన విజయానికి సంకేతాళు ఇస్తున్నాయన్నారు. గ్రాడ్యుయేట్ల యొక్క భవిష్యత్తుకు బంగారు బాట చూపుతున్న విధంగా అనిపించిందని తెలియజేస్తూ, ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ రెండవ సంఖ్యపై ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్, మెదక్ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్య మాదిగ, మాజీ సర్పంచులు వెంక గౌడ్, గుట్ట కిందిపల్లి లక్ష్మణ్ యాదవ్, మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంగ మోహన్ గౌడ్, యువ నాయకులు జయరాజ్, ఆంజనేయులు, సాయిబాబా గౌడ్ మరియు పట్టబద్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి...

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్....

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 22:(నేటినిజం ప్రతినిధి): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

శనివారం వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లిలోని నిర్మలా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ డే సెలబ్రేషన్ లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై స్పోర్ట్స్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు..

ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు..వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైన దృఢంగా ఉంటారని పేర్కొన్నారు.. ల

క్రీడల వల్ల మానసిక ఉల్లాశం శరీరక దృఢత్వం లభిస్తుందన్నారు... ఆనాడు చదువుకుందాం అంటే సౌకర్యాలు లేని సందర్భంలో ఇప్పుడు సకల సౌకర్యాలు ఉన్నాయని చక్కగా చదువు లో రాణించి తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు..

విద్యావలన జీవితంలో మంచిని స్వీకరించి చెడును వదిలేయన్నారు..ఉపాధ్యాయులు విద్యార్థులలోని సృజనాత్మను వెలికి తీసి వారిని ఆయా రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.

ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 22 (నేటి నిజం ప్రతినిధి) : శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరితగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, బాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, రాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి...

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్....

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 22:(నేటినిజం ప్రతినిధి): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..శనివారం వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లిలోని నిర్మలా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ డే సెలబ్రేషన్ లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై స్పోర్ట్స్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు..వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైన దృఢంగా ఉంటారని పేర్కొన్నారు.. క్రీడల వల్ల మానసిక ఉల్లాశం శరీరక దృఢత్వం లభిస్తుందన్నారు...ఆనాడు చదువుకుందాం అంటే సౌకర్యాలు లేని సందర్భంలో ఇప్పుడు సకల సౌకర్యాలు ఉన్నాయని చక్కగా చదువు లో రాణించి తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు..విద్యావలన జీవితంలో మంచిని స్వీకరించి చెడును వదిలేయన్నారు..ఉపాధ్యాయులు విద్యార్థులలోని సృజనాత్మను వెలికి తీసి వారిని ఆయా రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. పాఠశాలలో పేద విద్యార్థులకు ప్రాధన్యత ఇవ్వలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో విద్యావ్యవస్థల పెను మార్పులు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు... ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందన్నారు... విద్యార్థులు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు రాణించాలని పిలుపునిచ్చారు.

జాతీయ సాహిత్య పరిషత్- కరీంనరం

-రజనిశ్రీ సాహిత్య పురస్కారానికి కవితా సంకలనాల ఆహ్వానం

ప్రముఖ కవి, నాట్యాచార్యులు రజనిశ్రీ గారి పేరు మీద జాతీయ సాహిత్య పరిషత్- కరీంనగర్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం

సాహిత్య పురస్కారాన్ని రజనిశ్రీ గారి కుమారుడు, సాహితీవేత్త, మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలల సంయుక్త కార్యదర్శి శ్రీ జి.వి.శ్యాంప్రసాద్ లాల్ గారు అందజేస్తున్నారు .ఈ సంవత్సరం ఈ పురస్కారం కవిత్వానికి అందించడం జరుగుతుంది. పురస్కారం కింద ప్రశంసా పత్రం,శాలువాతో పాటు 10,116/---(పది వేల నూట పదహారులు) నగదు బహుమతి అందించబడును.

కవిత్వంలో పద్య,గేయ,వచన కవితల సంకలనాలు మాత్రమే పంపగలరు. శతకాలు,దీర్ఘ కవితలు,లఘు రూప ప్రక్రియలకు చెందినవి స్వీకరించబడవు. కవులు వారి వారి కవితా సంకలనాలు 2022 జనవరి నుంచి 2024 డిసెంబర్ వరకు ముద్రించబడినవి మాత్రమే పోటీలకు పంపించాలి.. ఇవి ప్రతిదీనాలుగు ప్రతులు ఈ క్రింది చిరునామాకు మార్చి 20వ తేదీ 2025 లోగా చేరునట్లు పంపించగలరు.

ఆ తర్వాత వచ్చిన ఎంట్రీలు స్వీకరించబడవు.ప్రతులు పంపించాల్సిన చిరునామా:గాజుల రవీందర్, ఇంటి నంబర్ 8-3-255/1, రామచంద్రాపూర్ కాలనీ, రోడ్ నంబర్ 12, భగత్ నగర్, కరీంనగర్ -505001

మరిన్ని వివరాలకు:అధ్యక్షులు గాజుల రవీందర్ , ఫోన్ నెంబర్ 9848255525 లలో గాని లేదాప్రధాన కార్యదర్శి నంది శ్రీనివాస్ 9490401861 ఫోన్ నెంబర్లలో కానీ సంప్రదించగలరు.

తెలంగాణ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో
డా. మాడభూషి రంగాచార్య స్మారక సంఘం

ఆహ్వానం

2024 సంవత్సరానికి
డా. మాడభూషి రంగాచార్య స్మారక కథా పురస్కార ప్రదానం
శ్రీ సి.శ్రీనివాస్ గౌడ్ గారికి
(మార్జినోళ్ళ 'కథల సంపుటి)

సభాధ్యక్షుడు
శ్రీ సుధామ

ముఖ్య అతిథి, బహుమతి ప్రదాత
శ్రీ విహారి

ఆప్త వాక్యం
డా. మామిడి హరికృష్ణ

మార్జినోళ్ళ 'పుస్తక పరిచయం
డా. నాళేశ్వరం శంకరం

పుస్తకావిష్కరణ
నేటి కాలపు నేటి కథకులు - 5వ సంపుటి

ఫిబ్రవరి 25, 2025 మంగళవారం సాయంత్రం 5:30.గం. లకు
వేదిక రవీంద్రభారతి మిని హాల్

నిర్వాహకులు
శ్రీమతి మాడభూషి లలితాదేవి

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.